✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 13 | ఎడిటర్ : వై. కనకరాజు | 2008 ఫిబ్రవరి 16-29 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పచున్నాడు.




## విమోచకుడు 1

✶ మహోన్నతుడైన దేవుడు తమకు "విమోచకుడనియు" వారు జ్ఞాపకము చేసికొనిరి.

ప్రియమైన దేవుని వారలారా! పైన చదివిన లేఖనం దేవుడే విమోచకుడని చెప్తుంది. దేవుడే విమోచకుడని "వారు" అని కొందర్నే గుర్తిస్తూ వారు జ్ఞాపకము చేసికొనిరి అని అంటుంది. నిజమే కదా! మరి నేడు లోకాన ఎందరు దేవునిని తమ విమోచకునిగా గుర్తి స్తున్నారు? ఆలోచించాలి! అసలు దేవుడు మనల్లెందుకు విమోచించాలి! అంతటి బందకా లు మనకేమి ఉన్నాయి? అని ఆలోచిస్తే.... మన బ్రతుకుల లో భౌతికంగా ఎన్నో బందకాలు కనబడ్తాయి. వాటిని మనకున్న తెలివితోను, ధనంతోను, ఎదుటవారి సహాయంతోను పరిపరి విధాల విడింపించు కొనుటకు ప్రయత్నిస్తాము. కొన్నిటి నుండి విడిపించబడు తుంటాము, మరికొన్నిటి నుండి విడిపించుకొనుటకు శాయ శక్తులా ప్రయత్ని స్తుంటాము. ఇవన్నీ భౌతిక సంబంధాలకు చెందినవి మాత్రమే. ఆధ్యాత్మి కులైన వారు అనగా దేవుని నమ్మువారు విడిపించు కొనుటకు ప్రయత్నించేది తమ తమ పాపక్రియల ద్వారా సంక్రమించిన పాపాల నుండి మాత్రమేనని సుళువుగా చెప్పవచ్చు. ఆధ్యాత్మికులె వ్వరైనా తమ పాపబంధ కాలనుండి విమోచింపబడు టకు ఈ లోకంలో అనేక రకాలుగా ప్రయత్నించుట జగమెరిగిందే. అటువంటి వాటిలో "బలులు" అర్పించుట ఒకభాగం. బలులు అర్పించుట వలన ఏంజరుగుతందని ప్రశ్నిస్తే.... రక్తం చిందింపబడు తుందని తద్వారా మన పాపాలు క్షమింపడతాయని చేప్తుంటారు. అదే నిజమైతే ఏదైనా ఒక జంతువును నేడు బలిచ్చామనుకుందాం! అంటే నేటివరకు మనం చేసిన పాపాలు క్షమించబడి తుడిపి వేయ బడ్డాయను కుందాం! మరలా మనం బలిచ్చేదెప్పుడు? కొన్ని రోజుల తర్వాత అనుకుందాం! అంటే నేటి నుండి కొన్నిరోజులవరకు మనం చేసిన పాపాలు నిలిచే ఉంటాయి కదా. అటువంట ప్పుడు నేటినుండి మరలా మనం బలి ఇచ్చురోజు మధ్యలో మన మరణం ఉంటే? ఆలో చించాలి! పాపాలతో మనం పోయేది నరకానికే కదా. నేడు లోకంలో ఎవరెన్ని బలులిచ్చినా యజ్ఞయాగాదులు నిర్వహించినా పుణ్యకార్యాలు చేసినా అవన్ని యు మనల్ని పాప భీతినుండి విమోచించి పరలోకానికి చేర్చుటకే అని నమ్ముతున్నాం. కాబట్టి మనల్ని మన పాపాల నుండి విమోచించి నరకాగ్ని నుండి తప్పించు రక్షణ మార్గం ఎరుగుట అవశ్యం. నిరంతరం మనల్ని రక్షంచే బలి ఏదైన ఉందాయని వెతికితే... చరిత్రలో సాక్ష్యంగా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా పరలోకపు దేవుడు నిదర్శనంగా బైబిలునందున్న లేఖనాన్ని చూద్దామా...

2లో...

**క్రైస్తవనాడు పేపరు ఏజెన్సీకొరకు సంప్రదించండి. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఏజెన్సీ ఇవ్వబడుతుంది**

**మీ పరిసర ప్రాంత వార్తలు తెలియజేయ అవకాశమిస్తున్నాం సద్వినియోగం చేసుకోండి**

**మీరే రిపోర్టర్లు!**

# రాష్ట్ర ప్రభుత్వ ఆకర్షణీయ బడ్జెట్

## ఒక లక్షా నాలుగువందల ముప్పైయ్యారు కోట్లు



- ఇది మన దేశంలో గల మిగిలిన రాష్ట్రాలకన్నా (ఉత్తరప్రదేశ్ మినహా) పెద్దబడ్జెట్.
- పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాలకంటే ఎక్కువ.
- ఏరాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా మా ప్రభుత్వం మిగులు బడ్జెట్ ప్రవేశపెట్టింది-వై.యస్.



*హైదరాబాద్ ఫిబ్రవరి:* బడ్జెట్‌లో కేటాయించబడిన వాటి ప్రాధాన్యతలు బహుఘనంగా కన్పడుతున్నాయి. వాటినెరవేర్పుకై నిరంతరం శ్రమించాల్సిన అవుసరత ప్రతిశాఖపై ఉంది. అందుకు ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉంది, చేస్తారనే ప్రజల నమ్మకం. ఎందుకంటే రాబోయే ఏడాది ఎలక్షన్లున్నాయి ఈ బడ్జెట్ అమలు సాధ్యమైతే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఎదురుండదని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. పేదల్ని బురిడీ కొట్టించే మాయాజాల బడ్జెట్ అని ప్రతి పక్షాలు విమర్శిస్తున్నాయి.

# క్షమాపణ చెప్పిన ఉండవల్లి



*రాజమండ్రి ఫిబ్రవరి :* భారతీయుల సామాజిక స్పృహను, మేథోసంపత్తిని ప్రపంచానికి చాటిచెప్పిన బాబాసాహెబ్ డా॥బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడం దురదృష్టకరంగా భావిస్తూ ఇటివల సంచలన వ్యాక్యలు చేసిన? కాంగ్రెస్ పార్టీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ దళితులు నన్ను క్షమించాలని విజ్ఞప్తి చేశారు. నేను అన్నానో... లేదా అనేది ప్రక్కకు పెడదాం. వారి మనోభావాలను గాయపరిచాను కాబట్టి క్షమాపణ కోరుతున్నానని ఆయన చెప్పారు. అంబేద్కర్‌ను ఎవరూ విమర్శించలేదు. ఆయన గాంధీ, నెహ్రూలతో సమానమై న వ్యక్తి. అంబేద్కర్ మీద అభిమానం ఉందని చెప్పారు.

ఇదొక పెద్ద సమస్యగా మార్చడానికి రామోజీరావే కారణం. లేనిది చెప్పించారని, వక్రీకరించి చేసింది ఆయన. నా రాజకీయ జీవితాన్ని సమాధి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది నాకు లెక్కకాదు. అవసర మైతే ఎంపి సీటు వదిలేస్తాను. మార్గదర్శి విషయంలో మాత్రం రాజీపడేది లేదని తెలిపారు.

**క్రైస్తవనాడుకు ఆంధ్రాఅంతటినుండి చందాలు పంపుతూ ప్రోత్సహిస్తున్న పాఠకులకు కృతజ్ఞతలు**

# అధ్యక్షపదవి నుండి వైదొలిగిన 'ఫిడేల్ క్యాస్ట్రో'!

*ఫిబ్రవరి 19 న్యూస్ :* అమెరికా ఆధిపత్యాన్ని దిక్కరించిన సాహసి, విప్లవనేత, క్యూబా ప్రజల విజేత ఫిడేల్ క్యాస్ట్రో (81) అధ్యక్షపదవి నుంచి వైదొలిగారు. ఈ మేరకు ఆయన సంతకంతో కూడిన లేఖను ప్రచురించారు. అధ్యక్షపదవితో పాటు సైనిక దళాల కమాండర్-ఇన్-చీఫ్ పదవి నుంచి కూడా తప్పుకున్నారు. కాస్ట్రో 1959లో కమ్యూనిస్టు విప్లవం అనంతరం అధ్యక్షుడిగా గద్దెనెక్కారు. 49 ఏళ్లపాటు పదవిలో కొనసాగిన ఆయన అగ్రరాజ్యం అమెరికాకు పక్కలో బల్లెంలో నిలిచారు. 1962, ఆగస్టు 13న క్యూబాలోని బైరాన్‌లో జన్మించారు. స్పెయిన్ నుంచి వలస వచ్చిన ఆయన తండ్రి ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడిపే వారు. న్యాయవాద విద్యనభ్యసించారు. 1959 జనవరి 1న విప్లవోద్యమం ద్వారా అప్పటి క్యూబా అధ్యక్షుడు, నియంత బాటిస్టాను గద్దెదించి, అధికార పగ్గాలు చేపట్టారు. ఆయన పదవి కాలంలో 1962లో ప్రచ్ఛన్నయుద్ధం సందర్భంగా అమెరికాకు వ్యతిరేకంగా క్యూబాలో అణుక్షిపణులను మోహరించడానికి సోవియట్‌కు అనుమతినిచ్చారు.



ఫిడేల్ క్యాస్ట్రో

# ఎట్టకేలకు 2006 డిఎస్సీ ఫలితాలు విడుదల

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 :** చాలాకాలంగా ఎదురుచూస్తున్న 2006 డిఎస్సీ అభ్యర్థుల ఎదురుచూపు ఫలించింది. వాటి ఫలితాలను మంగళవారం శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ జి.కిషన్ తన కార్యాలయంలో విడుదల చేశారు. 2006 ఆగస్టు 8న ఎస్‌జిటి పరీక్షలు జరిగిన సంవత్సరం తరువాత ఫలితాలు విడుదలయి, నియామక కార్యక్రమం ప్రారంభమయింది. డిఎస్సీకి తెలుగు మీడియంలో 5699, ఒరియా మీడియంలో 327 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా నోటిఫికేషన్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని తెలుగు మీడియంకు 554 పోస్టులు, ఒరియాలో 31 పోస్టుల భర్తీకి ఫలితాలు విడుదలచేశారు. 24, 27 తేదీల్లో సర్టిఫికెట్ల పరిశీలన, 28, 29 తేదీల్లో కౌన్సిలింగ్ జరగనుంది.



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

**విజయవంతమైన ప్రార్థనకు మార్గము**

4లో



కె.ఎ.పాల్

**కె.ఎ.పాల్ హృదయ స్పందన**

7లో

**సర్వసత్య మహాసభలు**

8లో

✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం




*(మొదటి పేజీ తరువాయి...)*

మనందరకును తండ్రియు మహోన్నతుడైన దేవుడు చేసినకార్యం కనబడుతుంది. పరిశుద్ధుడైన యేసుక్రీస్తు రక్తం శిలువపై చిందించి ఆయన యందలి విశ్వాసముంచువారికి ఆ రక్తంచే అనుక్షణం పాప క్షమాపణను అనుగ్రహించి యున్నాడని బైబిలు సాక్ష్య మిస్తుంది.అందును బట్టి క్రైస్తవు లందరు తమ బ్రతుకులను భూమిపై చాలించి "నిద్రించిన" తర్వాత అనగా లోక దృష్టిలో మరణా నంతరము పరలోకం పొందు తామని నమ్ముదురు. ఇది బైబిలు బోధించిన ఆధ్యాత్మిక సత్యం.

**✶ పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండిబంగారములవంటి క్షయవస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని "అమూల్యమైన రక్తముచేత" అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లవంటి "క్రీస్తురక్తము చేత" విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా?**

పై లేఖనాన్ని బట్టి క్రైస్తవులందరు ప్రభువైన యేసుక్రీస్తు శిలువపై చిందించిన రక్తం వల్ల తమ పాపాలు ప్రతినిత్యం కడుగబడతాయని నమ్ముదురు.

ఆరక్తం అమూల్యమైనదని బైబిలు చెప్తుంది. అనగా మూల్యం (విలువ) కట్టలేనిదని అర్థం. నిజమేకదా మనపాపాల్ని కడిగి పరలోకాన దేవుని సన్నిధికి చేర్చే పరిశుద్ధ రక్తానికి విలువ కట్టుట ఎవరికి సాధ్యం! యేసు చిందించిన రక్తం ఎవరికోసం? సర్వలోకుల పాప ప్రాయశ్చిత్తార్థం కోసం అంటుంది బైబిలు. సర్వలోకులు దేవుని పిల్లలే. తనపిల్లలందరు భూమిపై తమ యాత్ర ముగిసిన తర్వాత తన చెంతకే చేరాలని దేవుని అభీష్టం. నరకానికి ఎవ్వరూ పోరాదని ఆయన సంకల్పం. అందును బట్టి ప్రభువైన యేసుక్రీస్తు రక్తం లోకంలో గల అందరకును వర్తిస్తుందని లేఖనం చెప్తుంది. అదేంటో కూడా చదవండి.

**✶ ఆయనే(యేసుక్రీస్తే) మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు "సర్వలోకమునకును" శాంతికరమై యున్నాడు.**

ప్రియులారా! యేసు ఏఒక్కరి కోసమో తన పరిశుద్ధ రక్తం చిందింపలేదు. అందరి కోసం చిందించారని ఎరగాలి. అలా ఎందరు ఎరుగుదురో వారందరి పాపాలను కడిగివేయుటకు యేసు రక్తం ఉపకరిస్తుంది. యేసురక్తమును గూర్చి బైబిలు చెప్పిన ఇంకొక వచనం చూద్దాం.

**✶ దేవుడు వెలుగైయున్నాడు.... ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్యసహవాసము గలవారమైయుందుము అప్పుడు ఆయన కుమారుడైన "యేసురక్తము" ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.**

దేవుని మహాకృపవలన మనం పాపాలనుండి విమోచింపబడుతున్నాం. దినదినం మన బ్రతుకులలో మార్పులు లోకానికి చూపుతున్నాం. అందును బట్టి దేవునికే మహిమ. మార్పులు చూపని బ్రతుకులు క్రీస్తును ఘనంగా లోకానికి కనబర్చలేవని మనం అనుక్షణం గుర్తుంచుకోవాలి.

**(ఇంకావుంది)**

# విశ్వాసీ.... సాక్షిగా మారు



సిస్టర్ **పద్మావతి** (హెచ్.ఎమ్.)

ఈనాడు కొన్ని సంఘాలు సంఘ పరిస్థితులను చూసినట్లయితే మన క్రైస్తవ విశ్వాస సోదరులు వారి విశ్వాసమును మధ్యలో కోల్పోయి ఎదుటివారికి మాదిరిగా ఉండలేక పోతున్నారు. అలా అయితే మనలో ప్రేమ (దేవుని) చల్లారిపోతుంది. మీరు లోకమునకు ఉప్పు అయిఉన్నారు. అన్న దేవుని మాట ప్రకారము మనలో సారము నిస్సార మయితే అది బయట పారవేయబడి అన్యజనులతో తొక్కి వేయబడుతుంది. ఇట్టి స్థితి భయం కరము. దీనిని మనం అధిగమించాలి.

అసలు విశ్వాసి అంటే ఎవరు? రోమా 10:9 ప్రకారము యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకుని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయ మందు విశ్వాసించిన యెడల నీవు రక్షింప బడుదువు. అనగా ఆయన ప్రభువని ఎవరైతే వారి హృదయమందు విశ్వసించి రక్షింపబడతారో వారు విశ్వాసి. విశ్వాసు లైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన రక్షణ అనుభవము ఉంటుంది. కుటుంబ, ఆర్థిక, సామాజిక భౌతిక పరిస్థితులను బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కరకమైన రక్షణానుభవము ఉంటుంది. రక్షణ అనేది ఈ లోక మానవులు ఉచితంగా ఇవ్వలేనిది. అధికారికంగా కల్పించలేనిది.

ఈ లోకంలో ఎక్కడైనా శాంతి, సమాధానము, రక్షణ అనేవి అమ్మబడు తున్నాయి అనే ప్రకటనలు ఎప్పుడైనా చదివామా? లేదు చదవలేదు. ఒకవేళ అదే గనుక జరిగితే ప్రకటన వచ్చిన ప్రాంతం ఎంత కుగ్రామమైన ఆ ప్రాంతానికి దేశ విదేశాలనుండి కూడా అందరూ వచ్చి క్యూలో నిలబడి కొనుక్కొవటానికి సిద్ధమవుతారు. ఊహించండి ఆ క్యూ యొక్క రద్దీని. ఈ సినిమాలు, సరదాలు, పిల్లనుంచి పెద్దలదాకా కోరుకునే పార్కులు, సందర్శనా స్థలాలు ఇవన్నీ కాస్త తాత్కాలిక, మానసిక ఉల్లాసాన్ని ఇవ్వగలవేమోగాని ఖచ్చితమైన శాంతి సమాధానమును ఇవ్వలేవు. ఇక రక్షణ విషయానికి వస్తే మనకెంతో మంది ప్రాణస్నేహితులు అమితంగా ప్రేమించు తల్లి తండ్రులు, బంధువులు ఉన్నా ఖచ్చితమైన ప్రాణాపాయ స్థితివస్తే ఎవరిని వారు రక్షించు కోవటానికి చూస్తారే తప్ప మనలను రక్షించటానికి ఎవరూ ముందుకురారు. ఆ సమయంలో అట్టి ఆలోచనా వారికి తట్టదు. ఎవరైనా మన భర్తగాని, భార్యగాని తల్లితండ్రులుగాని అట్టి ప్రయత్నం చేసినా వారి ప్రాణాల మీదకు వచ్చే వరకూ ప్రయత్నించే సాహసం చేయలేరు. అందుకే బైబిలు చెబుతుంది. "రక్షణ యెహోవాది" అని. ఆయన మాత్రమే రక్షించగలరు.

'శాంతి సమాధానాధిపతి' అని ఆయనకు పేరు. శాంతి సమాధానానికే యేసు క్రీస్తు అధిపతి అని బైబిలు చెప్తుంది. అధిపతి చేతి క్రింది ఎంత మంది పనివారు ఉంటారు? ఆయన చేతిలో ఎన్ని సదుపాయాలు, సౌలభ్యాలు ఉంటాయి? అనగా నీవు ఏరకమైన శాంతిని , సమాధానమును కోరుకుంటావో, ఏ స్థితిలో ఏ ఇబ్బందిలో ఏ విషయంలో ఏ వర్గంలో, ఏ జాతిలో, ఏ వర్ణంలో ఉండి కోరుకుంటున్నావో అన్నింటికీ, అన్ని స్థితులకు, సరిపడగల శాంతి, సమాధానం ఇవ్వగల దేవుడు అని అర్థం. అటువంటి శాంతిని, సమాధానమును, రక్షణను వారికీ, వీరికీ అనే బేధం లేకుండా అందరికీ ఉచితంగా ఇవ్వగల దేవుడును కలిగి ఉన్న నీకు ఒక ప్రత్యేక రక్షణ అనుభవం ఉంది కదా! మరి దానిని ఇతరులతో పంచుకోవడం చేయాలి! అదే సాక్ష్యం.

**సాక్ష్యం అనగా.....**

దేవుడు నిన్ను ఏస్థితినుండి ప్రస్తుత స్థితికి తీసుకువచ్చాడో ఎలాంటి మనస్తత్వమును ఏ విధంగా మార్చాడో, ఏలాంటి సంకెళ్ళను విడగొట్టి నిన్ను స్వేచ్ఛా వీరునిగా చేసియున్నాడో నలుగురి ముందు తెలియజేస్తూ ఆ దేవుని మహిమ పరచగలగటమే సాక్ష్యం. మరి నీవు సాక్షిగా ఉంటున్నావా? నీ దేవుని శక్తిని, మహిమను, గొప్పతనమును నలుగురి ముందు ఎప్పుడైనా ఒప్పుకున్నావా? విశ్వాసీ నీవెపుడూ విశ్వాసిగానే ఉండిపోతూ, ఆరక్షణా నందమును మనసులోనే దాచు కుంటాను అంటే నీ ప్రేమ, దేవునికి వెల్లడికాదు. నా మనసు ఆయనకు తెలియును కదా అని నీ వనుకోవచ్చు.

**యెహోవా మీద క్రొత్త కీర్తన పాడుడి. సర్వభూజనులారా యెహోవా మీద పాడుడి. యెహోవా మీద పాడుడి. ఆయన నామమును స్తుతించుడి. అనుదినము ఆయన రక్షణ సువార్తను ప్రకటించుడి. అన్యజనులలో ఆయన ఆశ్చర్య కార్యములను ప్రచురించుడి.**

**-కీర్తన 96:1-3**

*ఇలా ప్రచురించుటయే సాక్ష్యము. కావున విశ్వాసీ - సాక్షిగా మారు.*

## సౌరకుటుంబం అంచుల్లో కొత్తగ్రహం!



***టోక్యో, ఫిబ్రవరి :*** సౌర కుటుంబం వెలుపల కొత్త గ్రహం ఉన్నట్లు జపాన్‌లోని కోబ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇది భూమి సైజులో మూడింట రెండొంతులు ఉండొచ్చని పేర్కొన్నారు. దీన్ని త్వరలోనే గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. 10 ఏళ్లలో దీన్ని కనుగొనవచ్చన్నారు. తడాషి ముకాయ్ నేతృత్వంలోని పరిశోధకుల బృందం పరిశోధన నిర్వహించింది. గ్రహాల జాబితా నుంచి ప్లూటోను తొలగించి చాలా దేశాల్లో పాఠ్యపుస్తకాలు ముద్రించిన నేపథ్యంలో ఈ కొత్త గ్రహం విషయం వెలుగులోకి రావడం విశేషం.

**చందాలు పంపి క్రైస్తవనాడును ప్రోత్సహిస్తున్న వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవునికే మహిమ కలుగు గాక!**

సూక్తి

**❁ ఎవరి కష్టఫలితం వారికి ఉండేట్లు చూడటమే మంచి ప్రభుత్వం బాధ్యత -అబ్రహాం లింకన్**

**క్రైస్తవనాడు**

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. పంపుతారు కదూ!

ఇప్పటికే పై విధంగా అనేకులు సహకరించుట ద్వారా సువార్త చేయువారిలో వారూ వున్నారని, మరెందరికో సాక్ష్యమిస్తూ, ఇంకొందరిని కూడా క్రైస్తవనాడు ఫ్యామిలీగా మారుస్తున్న వారి అభిమానానికి మా జోహార్లు. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్థారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా

Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 .
Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

ఫోన్స్ : 9346960601,9849134647 9393121588, 9866113513

**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :13 ఫిబ్రవరి 16-29, 2008

☆ ☆ ☆

# క్రీస్తునందు సరిచేసుకోవాలి! ప్రేమను కనబర్చాలి!!

ప్రభువునందు ప్రియులకు,

ఈ మధ్యకాలంలో క్రైస్తవనాయకులెందరో తరచూ వార్తల్లో ప్రముఖంగా కనబడుతున్నారు. ఆధ్యాత్మికంగా కనబడితే పర్వాలేదు కాని వివాదాల్లో ఇరుక్కుంటూ వార్తల్లోకి రావడం వల్ల క్రైస్తవ లక్ష్యం నెరవేరదు. యేసుక్రీస్తును గూర్చి ఎటువంటి వివాదం బైబిల్లో కనబడినా అవన్నియు ఆయన దేవునికోసం దేవుని పిల్లలైన ప్రజల కోసం పాటుపడినప్పుడు జరగినట్లున్నవే! ఆనాటి పాలకులైనా, మతబోధకులైనా ఆయనను అపార్థం చేసుకొనుటవల్లేనని బైబిలు స్పష్టీకరిస్తుంది. ఆయన భౌతిక సంబంధంగా ఎటువంటి ఆశలు కలిగిఉన్నట్లు బైబిలునందెక్కడను కానరాదు. ఆయన స్వంతప్రయోజనాన్ని ఆశించినవారనియు బైబిలు చెప్పట్లేదు. అటువంటి మహామనీషిని, నిర్దోషిని, పరిశుద్ధుని, పాపమెరుగని వారిని, దైవకుమారులని బైబిల్లో వ్రాయబడిన ప్రభువైన యేసుక్రీస్తుని అనుసరించువారు "లోకాశల్లోపడి" వివాదాస్పదులగుట ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్న భక్తిపరులైన క్రైస్తవుల మనోవేదనను ఎవరు అర్థం చేసుకోగలరు? ఆలోచించండి. ప్రియులారా! భూమిపై జీవించినంతకాలం తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు ప్రయాసపడిన యేసుక్రీస్తుని అనుసరించుట మనకు ధన్యత. ఆనాటి క్రీస్తుశిష్యులు ఆయనవలే దేవుని మార్గాన్ని అనుసరించినట్లు బైబిల్లో చూస్తున్నాం. వారిని పోలినడచుకోవలసిన మనలో ఎందరు 'నిజంగా' ఆయనను పోలినడచుకుంటున్నారు? ఎవరికి వారే ఆలోచించుకోవాలి. "లోకాన్ని" ప్రేమించువారెవరూ ఆయనకు 'నిజమైన' అనుచరులు కాలేరు! ఇది బైబిలు ప్రకటించే సత్యం. అందరు ఎరుగుట అవశ్యం. క్రైస్తవకుటుంబాలలో 'అందరూ' తండ్రియైన దేవునిని ఆయన అద్వితీయకుమారులైన యేసుక్రీస్తుని ఎరుగుతూ "తమ బ్రతుకులలో" వారిని మహిమపర్చాలి. ఆలాగున జీవించుటకు ప్రయత్నించని వారెవరైనా క్రీస్తువారు కాలేరు సుమా! ఎందుకంటే పిలువబడినవారనేకులు ఏర్పరచబడినవారు కొందరే అంటుంది బైబిలు, జాగ్రత్త! మనము పిలవబడినవారిలోనే ఉండిపోతున్నామా? లేక ఏర్పరచబడిన వారిలో చేరుతున్నామా? అని మనకై మనం అనుక్షణం ప్రశ్నించుకుంటూ "క్రీస్తునందు సరిచేసుకుంటూ" లోకానికి క్రీస్తు ప్రేమను చాటుదాం . అందుకోసరమే మనం పిలువబడ్డాం. మనం ఆలాగున జీవించుటకు ఇష్టపడితే ప్రభువే మన బ్రతుకులను అంతమువరకు సరిచేయును. ప్రభువు సరిచేయుటకు ఎల్లప్పుడు సిద్దమే, మరి మనం?

రాజు. వై. కె.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

✶ ఘనులు ఘనకార్యములు కల్పించుదురు
వారు ఘనకార్యములను బట్టి నిలుచుదురు

## పాస్టర్ పెలోషిప్‌లకు క్రైస్తవనాడు విన్నపం!

ప్రియులారా! ఇప్పటివరకు ఆంధ్రా అంతటినుండి అనేక ఫెలోషిప్‌ల నాయకులు క్రైస్తవనాడును తమ పత్రికగా భావించి ప్రోత్సహపరుస్తున్నారు. ముందుగా వారికి మా కృతజ్ఞతలు. అటులనే మిగిలిన పెలోషిప్‌ల నాయకులు తమ పెలోషిప్ ఆధ్వర్యంలో జరుగు వివరాలిచ్చి సహకరిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రాలో మీరేప్రాంతం వారైనా పర్వాలేదు. మీ వివరాలు, కార్యక్రమాలు మాకు పంపితే సవివరంగా ప్రకటిస్తాం. "ఒకరి సమృద్ధి ఇంకొకరి అక్కరకు అను లేఖనాన్ని నెరవేరుద్దాం" మనం కూడి క్రీస్తును ఘనంగా ప్రకటిద్దాం. ఫెలోషిప్‌ల ద్వారా చందాలు పంపువారికి ప్రత్యేక రిబేటు ఇవ్వబడుతుంది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం. మీ మీ ప్రాంత సమస్యలు, విశేషాలు మాకు పంపితే క్రైస్తవనాడు ద్వారా ప్రటిస్తాం,వార్తలుగా వ్రాస్తాం. రండి! మనం కూడి సమస్యల్ని వెలికి తెద్దాం! పరిష్కరింపజేసుకొనుటకు శాయశక్తులా కృషిచేద్దాం.

-ఎడిటర్.

## మీ చందాలు పంపి సహకరించండి

సూక్తులు

- విడవకుండా ప్రయత్నం చేసేవారిని చూసి ఓటమి భయపడుతుంది
- స్వశక్తితో పైకి వచ్చేవాళ్లకు 'అదృష్టం' అనేది అర్థంలేని మాట -ఇ.బవైట్.
- కాలం వృధా చేయక ఎపుడూ ఏదో ఉపయోగపడే పనే చెయ్యాలి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

బైబిల్ × సైన్స్ 24

✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి

✶ **వారు దాని పాడుచేయగా అది పాడై నన్ను చూచి దు:ఖించుచున్నది దాని గూర్చి చింతించు వాడొకడును లేడు గనుక దేశమంతయు పాడాయెను**

భూమిని పరిశోధనల నిమిత్తమును, తమ సొంతలాబాలకును భూమిని త్రవ్వటం, చెట్లను నరకటం వంటి పనులు ఎన్నో చేస్తున్నారు. అందువలన ప్రకృతి తన స్వభావాన్ని కోల్పోతూ ఎన్నో విపత్తులకు కారణం అవుతుంది. భూమిని దాని నుండి వచ్చు లాభాలను అనుభవించడం తప్ప దానిని చూచి చింతించేవారు లేక భూమి దేవునికి మొర్ర పెడుతూ దు:ఖిస్తుంది. సైనిక దళాలు, ఉగ్రవాదులు, యుద్ధాలపేరిట భూరాజ్యాలు ఎన్నో బాంబులు వాటిలో రకాలు భూమి మీద జరిగే పోరాటాల వల్ల భూమి దెబ్బతింటుదనుటలో సందేహం అక్కరలేదు. ఉదాహరణకు రెండో ప్రపంచయుద్దంలో సైనిక దళాలు వేసిన ఒక్కబాంబుకు "యురోషిమా, నాగసాకి" అను రెండు పట్నాలు నాశనం అయిపోయినట్లు గా మనకు తెలుసు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ రెండు పట్టణాల భూమి వంటలు వండటానికే వనికిరాకుండా నిస్సారమైపోయింది! అక్కడున్నవారి బ్రతుకును కాపాడుకొనుటకు వంటను ఓడలలో పండించుకుంటున్నారు. మానవుడు చేసిన ఎలాంటి బాంబునైన ప్రయోగించడానికి, కాలం చెల్లిపోయిన బాంబులను నాశనం చేయడానికి భూమినే వేదికగా చేసుకుంటున్నారు. ఇలా చేయుట వలన భూమి ఎంతో దెబ్బతింటుందని తెలిసినా వినాశనానికి కారణమగు ఆయుదాల తయారును నిలిపి వేయరు. అవి తయారు చేసిన వారికి ఎన్నో బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. దేవుడు భూమిని నాశనం చేయడానికి నోవాహు దినాల్లో ఆకాశపు వాకిళ్ళను విప్పి నీళ్ళను భూమిమీదకు రప్పించి నాశనం చేసినట్లు మనకు తెలుసు. ఇప్పుడైతే మానవులే నాశనాన్ని వాకిట్లో పెట్టుకొని తిరుగు తున్నారనిపిస్తుంది. భూమి మీద ఉన్న అణుబాంబుల్లో ఒక్క అణు బాంబు పేలినా మొత్తం భూమి నాశనమగుట తథ్యం. అభివృద్ధి చెంది భూమి మీద విస్తరించండని దేవుడంటే నాశనానికి అభివృద్ధి చెందుతున్నారు. నాశనానికి పాత్రులుగా మనలను దేవుడు భూమిమీద సృష్టించలేదు. పరలోకానికి వారసుగుటకు సృష్టించారు.అది మరిచి మనిషి తన ఇష్టానుసారంగా భూమి మీద జీవిస్తున్నాడు. దేవునికి ఇష్టం లేని మార్గంలో తిరుగుతున్న మనిషిని ఏమి చేయకుండా చూచి చూడనట్టుగా దేవుడున్నారంటే కారణం మనుషులు ఎప్పటికైనా మారకపోతారా అని. చివరకు కూడా మారకపోతే చనిపోయిన తరువాత నేరుగా వెళ్ళేది దేవుని దగ్గరకే. అక్కడ దేవునికి లెక్క అప్పగించడానికి మన దగ్గర ఏదీ లేక పోతే అప్పుడు మాత్రం దేవుడు చూచి చూడనట్లు వదలరు! నిత్య నరకాన్ని చూపించి అందులోకి త్రోసేస్తారు. ఆ నరకం భూమి మీద ఉన్న అణుబాంబులు, న్యూక్లియర్‌బాంబులు, ఆయుధాల నుండి వెలువడే శక్తి కన్న చాలా ఘోరంగా ఉంటుంది. అక్కడ త్రాగడానికి కూడా నీల్లుండవు. పండ్లుకొరుకుటను, ఏడ్పును తప్ప మరేమీ ఉండదు. నరకానికి వచ్చిన తరువాత ఇవ్వన్నీ చూచి బాధపడే కన్నా భూమి మీదే దేవుణ్ని ప్రకటించి ఆయన మార్గంలో స్థిరంగా చనిపోయినంత వరకు ఉండగలిగితే పరలోక ప్రవేశం పొందుతాము. ఈ లోక సామెత "కష్టేఫలి" అని అంటారు. కష్టపడితే గాని ఫలితం పొందలేము. సుఖపడిన తరువాత కష్టపడే దాని కన్నా కష్టపడిన తరువాత సుఖపడితే సుఖంలో ఉన్న ఆనందం తెలుస్తుంది. అందుకే దేవుడు మనలను భూమి మీద ఆయన పని నిమిత్తం సృష్టించారు. భూమిమీద దేవుని కోసం కష్టపడితే దేవుని చెంత ఆనందంతో నిత్యం సుఖం పొందుతాము. భూమి మీద సుఖపడితే చనిపోయిన తర్వాత నిత్యనరకాగ్నికి లోనౌతాము ఇదీ కూడా నిత్యమే. ఏది కావాలో తెలుకుంటూ సాధించుట బ్రతికున్న మన చేతులలో దేవుడు ఉంచారు. ఆలోచించండి! దేవుని కోసం పని చేయండి! లోకాశలను మరువండి! దేవునియందు ఆశీర్వదింపబడండి!

వివరణ: వై.ఎల్.రవిరాజు

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు యేసు క్రీస్తుకు సాక్ష్యా

" సూర్యోదయం కాగానే యూదుల పెద్దలు, ప్రధాన యాజకులు, శాస్త్రులు సమావేశమయ్యారు. వాళ్ళు యేసును మహాసభ ముందుకు పిలుచుకు వచ్చారు. మహా సభ సభ్యులు, "నీవు క్రీస్తువైనట్టైతే మాతో చెప్పు" అని అన్నారు. యేసు నేను చెబితే మీరు నమ్మరు. నేను అడిగితే మీరు చెప్పరు. కాని యిప్పటినుండి మనుష్య కుమారుడు సర్వశక్తి సంపన్నుడై దేవుని యొక్క కుడివైపున కూర్చుంటాడు" అని సమాధానం చెప్పాడు. వాళ్ళు నీవు దేవుని కుమారునివా? అని అడిగారు. ఆయన " మీరన్నది నిజం" అని అన్నాడు. తదుపరి వాళ్ళు మనకిక ఇతర సాక్ష్యాలు ఎందుకు? స్వయంగా అతని నోటనుండే విన్నాము అని అన్నారు. లూకా **22:66-71.** ఇదంతా చదివితే మీకు ఎంత వరకూ అర్థమైందో మాకు తెలీదు. దైవ వాక్యాన్ని తెరిచి పేజీలు తిరగవేస్తే కొంతవరకూ అర్థంకావచ్చు. బైబిలులో వ్రాయబడిన ఈ విషయాలు నిత్యసత్యాలు. మొన్న నా మిత్రుడు నాతో వాదానికి దిగాడు. కొంత నవ్వుకుంటూనే మాటల యుద్ధం జరగుతోంది. దాంట్లో కొన్ని విషయాలు నేను నేర్చుకున్నాను. కొన్ని విషయాలు వాడూ నా దగ్గరనుండి నేర్చుకున్నాడు. యేసుప్రభువును గురించి పూర్తిగా తెలుసుకొవాలంటే ఈ పుస్తకం పూర్తిగా చదివి తీరవలసిందే. మనం మన ఇండ్లలో ఈ పుస్తకాన్ని దాచుకోవచ్చు. అయితే పుస్తకాన్ని దాచడం కంటే చదవడం ముఖ్యం. చాలా మందికి ఇందులోని రహస్యం తెలీదు. బైబిల్‌లోని ప్రధాన బాగాలన్నిటిలో ఎక్కడో ఒక దగ్గర దీని అవసరం పడకపోదు. నలుగురు మధ్యలో ఈ మాటను గౌరవ ప్రధంగా పలకాలి. ఇది పవిత్రగ్రంధం. ప్రతి క్రిస్టియన్‌కి ఇది మరీ అవసరం. బైబిల్‌లో చాలా మాటలకు అర్థాలు తెలుసుకోకుండానే వాడుతూ వుంటారు. అందులో ఒకటి హల్లెలూయ ఇలా ఎన్నో వున్నాయి.

మాకు వ్రాయండి. ఆ పుస్తకాన్ని మీకు ఉచితముగా పంపిస్తాం.

ఇదీ అడ్రసు

నిరీక్షణ

పోస్టుబాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.
ఫోన్ : 0891-2550731, 98481 90731.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# గుడాల రాజులమ్మ జ్ఞాపకార్థకూటమి



థియోడర్ వెస్లీ కుటుంబం సభ్యులు మరియు తదితరులు
(ఇన్ సెట్‌లో థియోడర్ వెస్లీ)

క్రైస్తవనాడు ప్రతినిధి, తుని, ఫిబ్రవరి 21 :

ప్రముఖ క్రైస్తవనాయకులు థియోడర్ వెస్లీ తల్లి శ్రీమతి గుడాల రాజులమ్మ స్మారక కూటమి తునిలో ఘనంగా జరిగింది. కూటమిలో అనేక మంది విశ్వాసులు, పరిసర ప్రాంతవాసులు, స్థానిక, స్థానికేతర కాపర్లనేకులు పాల్గొన్నారు. ప్రముఖ క్రైస్తవనాయకులు, విశాఖలో పేరెన్నికగన్న నక్కా కృపారావు ముఖ్య ప్రసంగీకునిగా పాల్గొన్నారు. నాసా సంస్థ అధ్యక్షులు మరియు తుని పరిసర ప్రాంతాల యందు ప్రభుసేవలో బలంగా వాడబడుచున్న సి.హెచ్. ప్రేమదాస్ కార్యక్రమంలో పాల్గొని ఐక్యతను కనబర్చారు. సిబిసియన్‌సి ఛైర్మన్ టి.డి.ప్రసన్న కుమార్ తదితరులు వేదికను అలంకరించారు. శ్రీమతి గుడాల రాజులమ్మ తుని పరిసర ప్రాంతాల యందు ఎంతో సేవచేసారని కొందరు పెద్దలు గుర్తుచేసుకున్నారు. అన్నిటి కన్నా ముఖ్యవిషయం 8మంది సేవకులు ఆమె గర్భవాసాన పుట్టడ మేనని వక్తలు చెప్పారు. నేటిదినాల్లో కుటుంబాల్లో అంత మందిని కన్న వారూలేరు, ఒకవేళ కన్నా వారిలో ఎందర్ని దేవుని సేవకులుగా మలచ గలుగుతున్నారో మన మెరుగం దీకాదు. అలా ఆమె కన్నవారిలో 5వ వారిగా జన్మించినవారే థియోడర్ వెస్లీ. థియెడర్ వెస్లీని తెలియని క్రైస్తవ నాయకులు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో ఉంటారనుట సందేహమే. గుడాల రాజులమ్మ కోడలు దివ్యావెస్లీ అత్తగారితో తనకున్న అనుబంధాన్ని చెప్తూ ఆమె నాకు అత్తకాదు తల్లి అని చెప్పారు. ఆమె తనను కోడలుగా కంటే కూతురుగానే చూసేవారని చెప్పారు. నేను మంచి తల్లిని కోల్పోయానని చెప్తూ దివ్యావెస్లీ కన్నీళ్ళపర్యంత మయ్యారు. దివ్యావెస్లీ తన అత్తయైన గుడాల రాజులమ్మను గూర్చి సాక్ష్యమిస్తూ ఆమె వాక్యానుసార మైన జీవితం జీవించే వారని, ఎంతో తగ్గింపు జీవితం కనబర్చేవారని చెప్పా రు. మా అత్తయ్య లోసాధువైన, మృదువైన గుణాలు అక్షయాలం కారాలుగా నాకు కనబడేవని అవే నేడు నన్ను నడిపిస్తు న్నాయని చెప్పారు. నేటిదినాల్లో కూడా స్త్రీలు ఆలాగున ప్రభువునందు జీవిస్తే కుటుంబాలు ఎంతో ఆశీర్వదింప బడతా యని చెప్పారు దివ్యావెస్లీ. ఆమె ఇంకాచెప్తూ 10 సంవత్సర ముల నా



ప్రసంగిస్తున్న నక్కా కృపారావు

వివాహజీవితంలో మా మధ్య ఎటువంటి అనైక్యతా లేదని సాక్ష్య మిచ్చుట నాకెంతో ఆనందాన్ని స్తుందని చెప్పారు. తరువాత గుడాల రాజులమ్మ కుమారుల్లో ఒకరైన జోషిపాల్ తన తల్లిని గూర్చి చెప్తూ చిన్ననాటినుండి వారిని ప్రభువునందు ఎంత చక్కగా తీర్చిదిద్దారో వివరించారు.

మా అమ్మలో ఓర్పు ఎక్కువ. విసుగు ను నేనే నాడు చూడ లేదని చెప్పారు. ఇంటికి ఎవరు వచ్చినా ఆదరిం చేవారని చెప్పారు. ఎవరికైనా ఏదైనా ఇవ్వడం అంటే ఎంతో ఇష్టపడే వారు మా అమ్మని చెప్తూ ఆనారో గ్యమున్నా సేవకుల్ని ఆదరణతో చూస్తు పరిచర్య చేసేవారని గుర్తు చేసుకున్నారు. ముఖ్యప్రసంగికులైన నక్కా కృపారావు వాక్య వివరణలోకి వెళ్తూ థియోడర్ వెస్లీ కుటుంబ స్థులు శ్రీమతి గుడాల రాజులమ్మను గూర్చి ఇచ్చిన సాక్ష్యం నన్ను కదిలించివేసిందని ఎంతో వేదనగా చెప్పారు. ఇంతగొప్పసాక్ష్యం గల జీవితాన్ని జీవించి ప్రభువునందు నిద్రించిన గుడాల రాజులమ్మ స్మారక కూటానికి వచ్చిన వారందరు కారణం లేకుండా ఇక్కడకు రాలేదని చెప్పారు.దేవుని ఆశీర్వాదాన్ని ప్రతిఒక్కరు ఇక్కడనుండి పట్టుకెళ్లాలని చెప్పారు. మీరంతా ఆశీర్వాదాన్ని పట్టుకెళ్తారు ఇదొక ప్రవచనం అని చెప్పారు. నేడు ఇంత మంది ముందు ఆమె జీవితాన్ని దేవుడు తెలియజేసాడంటే మనమెంతో నేర్చు కోవాలి.

వాక్యం చెప్తూ హానోకు కొనిపోబడక మునుపు దేవునికిష్టునిగా నుండెను.

వాక్యాన్ని వివరిస్తూ హానోకువలే మొదట మనమెలా జీవించినను దేవునిని తెల్సుకున్న తర్వాత నుండి కడవరకు దేవునికిష్టులంగా ఉండాలని హెచ్చరికా పూర్వకంగా తెలియ జేసారు. దేవునిని పరలోకం నుండి భూలోకాని ఆకర్షించు కునేంత ఇష్టంగా హానోకు జీవించాడు. దేవునికి అంత ఇష్టుడై పోయాడు హానోకు. 60సంవత్స రాల తర్వాత తన బ్రతుకును మార్చు కున్నాడు హానోకు.

తర్వాత దేవుని కిష్టునిగా బ్రతికాడు. మరి మన జీవితాలెలా ఉన్నాయి దేవునికిష్టమైనవిగా ఉన్నాయా? రహస్యపాపా లేమైన మన జీవితంలో దేవునికి మనకి అడ్డుగా ఉన్నాయా? అని వేదికపైన, క్రింద నున్న అందరి యొద్దకు వస్తూ ప్రశ్నిస్తూ విస్మయం కలిగించారు నక్కా కృపారావు. మట్టిశరీరం భూమిలో విత్తుతున్నాం. అక్షయమైన మహిమ శరీరాన్ని పొందుతున్నాం అని గుర్తుచేస్తూ ఇదంతా క్రీస్తురక్తం వలననే సాధ్య మన్నారు. శ్రీమతి గుడాల రాజులమ్మ నేడు అటువంటి మహిమ శరీరం పొంది పరదైసులో



తమ అత్తయైన రాజులమ్మను జ్ఞాపకం చేసుకుంటున్న దివ్యావెస్లీ

ఉన్నారని ప్రభువురాకడలో ఆమె ఆమె భర్తలేస్తారని చెప్పారు. మనం కూడా ఆలాగుననే లేస్తామని చెప్పారు.మన సమాధులు తెరువ బడతాయా? తెరువబడే విధంగా మన జీవితాలు న్నాయా అని పరిక్షించు కుందామని చెప్తూ ముగిం చారు. తదనంతరం కూటమికి హాజరైన వారందరికిని ప్రేమవిందు ఏర్పాటు చేసి కూటమి ఆద్యంతం ఘనంగా జరిపారు ప్రముఖ క్రైస్తవనాయకులు థియోడర్ వెస్లీ. వారి సహకారులు తిమోథీ, పాల్‌రెడ్డి, ప్రకాష్ పనులలో సహకరించారు తదితరులు.



కూటమిలో పాల్గొన విశ్వాసులు

చందాలు పంపే సమయం ఇప్పుడే.
పంపి క్రైస్తవనాడును బలపర్చండి.

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

### ప్రార్థన ఒక ఆత్మీయ పోరాటము

సాదారణముగా కొన్ని పరిస్థితులలో ప్రార్థన ఒక చిన్న బిడ్డ తండ్రిని అడిగి పొందుకున్న ట్లుగా-తండ్రీ నాకు అది, ఇది కావాలని ఎలాంటి బాదావత్తిడి, భారము కలిగి ప్రార్థించరు. కొన్నిసార్లు ఈ విధంగా జరుగుతుంది కాని అన్ని సందర్భాలలో కాదు . మనము మన వ్యక్తిగత జీవితములో ప్రార్థన చేయుటకు శ్రమ, వేదన, బాధ పడాలి. ఆ విధముగా దేవుని సన్నిధిలో అంగలార్చాలి. ఎందుకు ఈ విధంగా చేయాలి? ఎందుకు ఈ పోరాటము? కారణమేమనగా మన ప్రార్థనా జీవితమును నాశనం చేసే అబద్దికు లకు జనకుడైన అపవాది జోక్యం చేసుకుంటాడు కాబట్టి. ప్రార్థనలో ముగ్గురు వ్యక్తులుంటారు, దేవుడు, ప్రార్థించే వ్యక్తి, మూడవ వ్యక్తి మన శత్రువు సాతానుడు. సాతానుడు ప్రార్థనను అడ్డగించి, వ్యతిరేకించి, ఆటంకాలను కలుగజేసి దేవుని వద్దకు చేరకుండా ఆలస్యం చేస్తాడు. ప్రార్థన సాతాను చిత్త వృత్తికి వ్యతిరేకమైనది. ప్రార్థించకుండా ప్రార్థనను వాయిదా వెయ్యటానికి ప్రయత్నం చేస్తాడు. కావున ప్రార్థన సాతాను శక్తి యుక్తులను, వాడి అంధకార క్రియలను శక్తి హీనం చేస్తుంది. ప్రార్థన సాతానును దాని అనుచరులను దయాదాక్షిణ్యం లేకుండా నాశనం చేస్తుంది. ప్రార్థనంటే కష్టంతో కూడుకున్న పని. ఇది సాతానునిపై హింసాత్మకంగా తిరగబడే చర్య. ప్రార్థన చేసేకొద్ది శత్రువు శక్తి హీనమవుతాడు, తక్కువ ప్రార్థన చేస్తే సాతాను శక్తులు విజృంభిస్తాయి. దేవుని వద్ద నుండి ఆటంకపరుస్తాడు. నేటి దినాలలో సాతానుడు ప్రపంచంలో అధికారము శక్తి కలిగియుండటానికి కారణం సంఘంలో ఉన్న సభ్యులు ప్రార్థించక పోవటమే. లేక తక్కువగా ప్రార్థించడం.

సాతానునితో పోరాటం అంటే దేవుని సన్నిధిలో కన్నీరు, మూలుగు, ఏడుపు, బాధ, హృదయము కృమ్మరించి దేవుని అడగడం. లోతైన ప్రార్థన ఒక పోరాటము. సజీవయాగముతో కూడిన పోరాటము ప్రార్థన. ఖరీదుతో కూడిన పోరాటము ప్రార్థన. విచారకరమైన విషయం ఏమిటంటే కొద్దిమంది తప్ప ఎక్కువ మంది దేవుని ప్రజలు ఈ సత్యము గ్రహించలేక పోవుచున్నారు.

ఈ విధముగ మనము ఎదిగి దేవుని సన్నిధిలో ప్రార్థనా పోరాటము సల్పుటకు ప్రోత్సాహపడుదుము. మనము సాతానునిపై పరిశుద్ధ క్రోధమును పెంచుకుందాము. మన మందరము కలిసి చెబుదామా సాతానా నేను నీతో తలపడతాను. యేసు నామంలో నిన్నుగాని, నీరాజ్యము ను గాని విచిపెట్టను. సాతానా!నేను నిన్ను వదలను.

### పట్టుదల ప్రార్థన

కొంత మంది విశ్వాసులు ఒకటి రెండుసార్లు లేక ఒకటి రెండు సంవత్సరాలు ప్రార్థిస్తారు కాని జవాబు దేవుని నుండి పొందుకొనకుండా నిరుత్సాహపడి దేవుడు నాకు జవాబు ఇవ్వలేదు 'హల్లెలూయ' అంటారు. ఒక అన్యుని కొరకు 4 లేక 5 సం..లు ప్రార్థించినా అతను మార్పు పొందలేదు ప్రార్థించే వ్యక్తి ప్రార్థన మానివేసాడు అంటే అర్థం అతను ప్రార్థనలో శక్తి వంతగా లేడని. కొన్ని సంధర్భాలలో మనం ప్రార్థించినప్పుడు చాలా ఆలస్యంగా జవాబు పొందుతాము. మనం ఆయన చిత్తంలో ఉంటే దేవుడు అనుగ్రహించిన ప్రార్థనాత్మతో జవాబు వచ్చేంత వరకు విడిచిపెట్టము. కొంత మంది ఈలాగు ఆలోచింస్తారు ఆధునిక యుగంలో కంప్యూటర్‌లో డేటా ఫీడ్ చేసిన తరువాత బటన్ నిక్కగానే వారికి జవాబు రావాలనే విధంగా ఆశపడతారు.

ప్రభువైన యేసు పట్టు విడువక చేసే ప్రార్థనను గురించి బోధిస్తూ ఈ మాటలు పలికెను. "మనుష్యకుమారుడు భూమి మీదకు వచ్చినప్పుడు విశ్వాసము ను కనుగొనునా?" ఈ ప్రశ్న ఆయన ఎందుకు ప్రశ్నించినాడు? అది ఈ విధంగా ఉంది. యధార్థమైన విశ్వాసం ఉన్నవారే నిజమైన ప్రార్థనలోకి వెళ్ళ గలరు. విచారకరం ఏమిటంటే ఈ దినం ప్రభువు వస్తే అలాంటి విశ్వాసం ఉన్నవారు చాలా కొద్దిమందే ఉంటారు. "ఏసు నామంలో లేచి నడువు" అని ఆజ్ఞాపించి నపుడు వారు నడుస్తారు. అంటే వారు "మాంత్రికులు " కారు కానీ వారు దేవుని సన్నిధిలో విసుకక ఆసక్తితో నిత్యం ప్రార్థనలో పోరాడేవారు. అపో 3:6 లో పేతురు, యోహానులు కుంటి భిక్షకునితో "యేసునామంలో నీవు లేచి నడువుమని" చెప్పారు.వాడు దిగ్గన లేచి నిలిచి నడిచెను. గుర్తుంచుకో వలసిన విషయం ఏమిటంటే వారు ప్రార్థించే సంఘానికి చెందిన ప్రార్థించే మనుషులు. కనుక మనం ప్రార్థనను సమాపించి నప్పుడు,మనం అందరికోసం పరిపూర్ణ మైన పరిచర్య చేస్తున్నాము.

ఈ అంశమును ధ్యానం చేసేట ప్పుడు మన నిమిత్తమై ఉచ్చరింప శక్యము కాని మూల్గులలో ప్రార్థించే పరిశుద్ధాత్మ దేవుడు, మన ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు మన పక్షాన ఉండి మనలను సర్వసత్యము లోనికి నడిపించును గాక! సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ. ఆమెన్.

### ప్రార్థనాలేమి అనగా ఏమి?

ప్రార్థనా లేమి అనగా ఆత్మీయ యుద్ధరంగంలో బలమైన యుద్దోపకరణములు తీసికోకుండా వెళ్ళడం లాంటిది. ప్రార్థనాలేమి శక్తి హీనమైనది.

ప్రార్థనా లేమి దేవునికి సంపూర్ణ వ్యతిరేకత. ప్రార్థనా లేమి అనగా దేవుని సన్నిధిని బుద్ధి పూర్వకంగా వ్యతిరేకించడం. దేవుని ఆజ్ఞలు పాటించకుండా ప్రార్థించడం మహా పాపం. ప్రార్థన లేక పోవడం అంటే సాతానుతో కలసి దేవునికి వ్యతిరేకంగా పోరాడడానికి నిశ్చయించుకోవడం. ప్రార్థన లేమి అంటే దేవుని చిత్తాన్ని దేవుని రాజ్యాన్ని నాశనం చేయడానికి నిశ్చయించుకోవడం. ప్రార్థన చేయకపోవడం వలన దేవుని గూర్చిన జ్ఞానం లేనివారిని ఎన్నటె న్నటికీ నరకములో పడవేయుటకు ప్రయాస పడినట్లే. ప్రార్థించకపోవడం వలన మనము అపవాదికిజయము ఇచ్చినట్లే. ప్రార్థించలేకపోయినట్లయితే ప్రభువులో వెనుకకు జారినవారిని నూతన పర్చలేము. ప్రార్థించక పోవడం అపవాదికి అంతిమ విజయము.

ఎవ్వరైతే ప్రార్థించరో వారు ప్రార్థించే దేవునికి శత్రువులు. ఆత్మలు నశించి పోవుటకు కారణం ప్రార్థనలేని విశ్వాసులు. అవశ్యకమైన ప్రార్థన లేక ఆత్మల భారంతో కన్నీటి అంగలార్పు ప్రార్థన, చేయకపోతే ఒక్క ఆత్మ కూడా దేవుని రాజ్యంలోకి రావడం చాలా కష్టం. ప్రపంచంలో ప్రతి ఒక్క ఆత్మను అపవాది తన అధీనంలో ఉంచు కొనుటకు కారణం సంఘం ఆత్మల భారం కలిగి ఏమాత్రము ప్రార్థించు టలేదు. సంఘము శక్తివంతముగా ప్రార్థించలేక పోవుచున్నది. ప్రార్థించని సంఘము, విశ్వాసులు దేవుని తీర్పు దిన మందు నశించు ఆత్మల విషయం లో లెక్క అప్పజెప్పవలసిన వారు ప్రార్థించ లేక పోయినట్లయితే(సంఘము, విశ్వాసులు), నశించు ఆత్మల రక్తాపరాధం విశ్వాసుల మీదికి వస్తుంది.

(ఇంకావుంది)

# నేనే పాపం ఎరుగను : కిడ్నీ రాకెట్ సూత్రధారి

**న్యూఢిల్లీ :** దేశచరిత్రలోనే మునుపెన్నడూ లేని స్థాయిలో మానవ అవయవ వ్యాపారం కిడ్నీ రాకెట్ సూత్రధారి డా॥అమిత్‌కుమార్ నేపాల్‌లో పట్టుబడ్డ విషయం తెలిసిందే! దాదాపు 15రోజుల వేట అనంతరం అమిత్ నేపాల్‌లోని ఒక రిసార్ట్‌లో సేదతీరుతూ పట్టుబడ్డాడు. అనంతరం మీడియాతో మాట్లాడిన తాను అమాయకుడినని, తననీ కేసులో ఎవరో ఇరికించారని చెప్పడం గమనార్హం. నేపాల్‌లో గత రెండు రోజులు సెలవు దినాలు కావడంతో అమిత్‌ను ఆదివారం కోర్టులో హాజరుపరుస్తామని ఈ కేసును ఇన్వెస్టిగేట్ చేస్తున్న డిఐజి రమేష్‌కుమార్ శ్రేష్ట మీడియాకు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బుని ఎటువంటి ఆధారాలు లేకుండా వెంట వుంచుకున్నందుకు నేపాల్ విదేశీ మారకద్రవ్య చట్టాల ప్రకారం అమిత్‌ను విచారిస్తారు.

అమిత్ పోలీసులకు పట్టుబడినప్పుడు తన వద్ద నగదు రూపంలో వున్న 9,36,000 రూపాయలు, 1,45,000 యూరోలు, 18,900 యు.ఎస్.డాలర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమిత్‌తో పాటు మనీష్‌సింగ్ అనే అతను కూడా రిసార్ట్‌లో వున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ఇతను ఇండియన్ లేక నేపాలీ అనేది ఇంకా తెలియలేదు. అమిత్‌తో పాటు మనీష్‌ని కూడా అరెస్టు చేసినట్లు కొన్ని నేపాలీ పత్రికలు తెలుపగా, అతను పారిపోయాడని మరికొన్ని పత్రికలు కథనాలు వెలువరించాయి. పోలీసులు మాత్రం ఇతని అరెస్ట్‌ను ధృవీకరించలేదు.

నేపాల్‌తో భారత్‌కు నేరగాళ్ళ అప్పగింత ఒప్పందం ఉన్నందున సిబిఐ అమిత్‌ను భారత్‌కు వీలైనంత త్వరగా తీసుకువచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవడం మొదలుపెట్టింది.

# చాకిరేవు

- ఎడిటర్

# వాక్యం విలువైనది

❒ సంఘాలలో వాక్యం వెనుకబడింది! ❒ ఆచారాలు ముందంజ ❒ ఇంకెన్నాళ్ళు?
❒ ఈ పరిస్థితి మారాలి ❒ అపుడే ప్రభువుకు మహిమ ❒ సంఘస్థులకు మేలు

## ✶ సిగ్గుపడక "రాజులయెదుట" "నీ శాసనములను" గూర్చి నేను మాటలాడెదను

**(గత సంచిక తరువాయి...)**

కాపర్లలో ఒకరంటే ఒకరికి పడదు. వారి సంఘాల విశ్వాసుల దగ్గరకు వీరు, వీరి సంఘస్థుల దగ్గరకువారు వెళ్ళి తమ సంఘాలకు రమ్మని పిలుచుట ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినబడు తోంది. ఇదెంత మాత్రమును క్రైస్తవజీవితాలలో హర్షించదగిన పరిణామం కాదని విజ్ఞులైన క్రైస్తవులు వేదనచెందు తున్నారు. కాపర్ల మాయలో పడి క్రిందటేడు ఒక ధనవంతుడైన క్రైస్తవ నాయకుడు చివరిదినాల్లో ఇబ్బందుల పాలైనారని తెలుస్తోంది. తన చివరిదినాల్లో ఇంకొక ధన వంతుని ఇంటికి సహాయంకొరకు వెళ్ళినట్లును విశాఖలో అనేకప్రాంతాల్లో వినబడు తోంది. ఈయన ఏ ధనవంతుని ఇంటికి చివరిదినాల్లో వెళ్ళారో ఆ ధనవంతుడు కూడా ఇతనిలాగే అమాకంగా (?) సేవ అనుకొంటూ "సేవఏంటో తెలియని వారికి" తన ధనాన్ని వెదజల్లుతు న్నారని చెప్పు కుంటున్నారు. తుదకు ఇతని పరిస్థితి కూడా ఆలాగుననే జరగవచ్చని చర్చించుకుంటున్నారు. సేవంటే ఏమిటో లేఖనాలలో ఉన్న దేవుని మనస్సెరిగి చేయుటే నని హితవు పలుకు తున్నారు. లేఖనాల ప్రకారం చేయు పరిచర్యకు ప్రభువే పోషకులు, నడిపింపుదారులు, రక్షకులు అని సాక్ష్య మిస్తున్నారు. ప్రియులారా! సేవంటే మనలోనే ఇన్ని రకాలుగా చర్చలు జరుగు తున్నాయి. కాబట్టి దేవుని మనస్సెరిగి ఎవరైనా సేవ చెయ్యాలి. కాపర్లు కూడా ప్రభువును ఘనపర్చాలి. తెల్లవారితే గొప్పవారిండ్లంట తిరుగుటకాదని ఎరగాలి. సంఘాలలో వాక్యానికి తగు సమయ మివ్వాలి. విశ్వాసులకు కఠినంగా అనిపిస్తా యేమో అనే మీమాంశతో వాక్యం బోధించరాదు. దేవునివాక్యం విశ్వాసులకేమిటి, కాపర్లకేమిటి, విన్నవారందరిని గద్దిస్తుంది. వాక్యమే దేవుడు. కాబట్టి ఆయనకు భయమేంటి? వాక్యానిబట్టి భయం మనకుండాలి. అపుడే మనం పరి పూర్ణతలోనికి వెళ్ళుటకు ప్రయత్నిం చగలం. వాక్యం ఎంతసేపు చెప్పినా సంఘాలలో వినేవారిగా విశ్వాసులను తీర్చిదిద్దాలి. వాక్యమందున్న ఆశీర్వాదాలు వారికి కాపర్లే తెలియ జేయాలి. మనప్రభువైన యేసుక్రీస్తు బోధిస్తుంటే మూడు రోజులు ఉండి విన్నారని మనం బోధించుటకే పనికొస్తామా? కనీసం సంఘంలో ఒకగంట సేపు విశ్వాసులను వినునట్లు పురిగొల్పలేమా? ఆలోచించండి. అదే లోకానికి సంబంధించు కార్యాలలో విశ్వాసులైనా, కాపర్లైనా గంటలకొద్దీ సమయాన్ని వృథాచేయట్లేదా! రేషన్ షాపుల్లోను, బ్యాంకుల్లోను, ఒకటేమిటి తుదకు బార్బర్‌షాపుల్లోను గంటల కొద్దీ ఎదురుచూస్తూ ఉండ గలుగుతున్నాం కదా.

సంఘంలో కనీసం ఒక గంటైనా వాక్యం వినునట్లు లేకపోతే ఎలా? అని ఎవరికివారే ప్రశ్నించుకోవాలి. దేవునిని అడుగుటకు, గొప్పవారింటికి సహాయం కొరకు వెళ్ళునపుడు మనలో ఎందరో గంటలకొలదీ ఎదురుచూస్తురంటారనేది బహిరంగ రహస్యమే. సంఘాలు బాగుపడాలంటే సంఘాలయందు మానవకల్పిత ఆచారవ్యవహారాదులు పోవాలి. దేవుని వాక్యానికి తగు సమయమిచ్చి తర్వాత మనం సత్క్రియలు చేయుట అలవాటు చేసు కోవాలి అలా ఖండితంగా ప్రకటించు ఎందరో అనుభవజ్ఞుల మాటలు ఇకపైనైనా ఆచరణలోకి తేవాలి ఆశ కలిగి దేవునినే ఘనపర్చాలి. అపుడు దేవుడే మనకు సహాయకుడై మనలోగల తన కార్యాలయందున్న ఆసక్తిని నెర వేరుస్తాడు. మనల్ని మన కుటుంబాల్ని లోకాన మహిమపరుస్తారు. అందుకే మనం పిలువ బడ్డాము

**✶ ఆవాక్యమే విశ్వాసులైన మీలో "కార్యసిద్ధి"కులుగజేయును.**

-ఆమెన్

# బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నూతన కార్యవర్గసమావేశం



వేదికను అలంకరించిన పెద్దలు

*క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం, ఫిబ్రవరి 17:*

బాప్టిస్టు ఆలయం, గోపాలపట్నం, విశాఖలో 22 బాప్టిస్టు సంఘాల వారు కూడుకొన్నారు. బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నూతన అధ్యక్షులుగా విశాఖలోనే గల క్విర్క్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి సంఘ కాపరి జి. ఐజియా ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షులు సుందర్‌సింగ్ వీడ్కోలు చెప్తూ.......నేను నూటికి ఒక వంతు మాత్రమే నా పదవికి న్యాయం చేయగలిగానని వినమ్రంగా చెప్పారు. గోపాలపట్నం చర్చి విశాఖలోనే గల ఎయిర్ పోర్ట్ బాప్టిస్టు చర్చికి పిల్లవంటిదన్నారు. ఈ చర్చి 1953లో స్థాపించబడిందన్నారు. మొట్టమొదటి బాప్టిస్టుచర్చి విశాఖలో 1911 మార్చి 6న స్థాపించబడించని తెలియ జేసారు. ఇప్పటికి 22 సంఘాలవరకు కట్టబడ్డా యని చెప్పారు. ఎందరో కృషి ఈ సంఘాల నిర్మాణంలో ఉందని గుర్తు చేసారు. పదవిలో ఎన్నికైనవారు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కష్టపడాలని హితవు చెప్పారు. ఎప్పటి పనులు అప్పుడే చేయాలన్నారు. ధీమాగా ఉండకూడ దన్నారు. ధీమాగా ఉంటే వెనుకబడి పోతామన్నారు. పదవులు ఆశించడం తప్పుకాదన్నారు. వాటి నిబెట్టుకోవడానికి కష్టపడాలన్నారు. పదవికి న్యాయం చేయని వారికి పదవెం దుకు అని ప్రశ్నిస్తూ సంస్థను చంపే విధంగా మన సేవలుండరాదని చెప్తూ నూతన అధ్యక్షులైన జి.ఐజియాకు సమయాన్ని అప్పగించారు. తరువాత నూతన ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.స్టీవెన్ పీటర్ మాట్లాడుతూ ప్రతి నెలా మనం కూడునప్పుడు పాటించ వలసిన జాగ్రత్తను వివరించారు. అదేంటంటే వచ్చినవారందరికి మాట్లాడే అవకాశం ఇస్తూ పోతే సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన సంఘాలవారికి సమయమివ్వలేక ఇబ్బందులు వస్తాయని గుర్తుచేసారు. తద్వారా సంఘాల మధ్య అనైక్యతకు దారి తెరిచినట్లేనని చెప్పారు. అందువల్లే అనేక ఫెలోషిప్‌లు నిర్వీర్యమైపోతున్నట్లు మనం వింటుం టాం అని గుర్తుచేసారు.ఆయన ఇంకా చెప్తూ ఇప్పటివరకు ఎందరో నాయకులు గా వచ్చి సంఘాలు స్థాపిం చారని మాత్రమే చెప్పు కుంటున్నాము. మనం కేవలం అందుకే పరిమితమవ్వక మనం కూడా అనేక సంఘాలు నిర్మించుటకు ప్రయత్ని ద్దాం. తద్వారా మనల్ని కూడా మన తర్వాత తరంవారు గురుచేసు కుంటారని చెప్తూ ముగించారు. తరువాత ఎయిర్ పోర్టు బాప్టిస్టు సంఘ పెద్దలు కంచర పాలెంలో గల సమాధు లకు సంబంధించిన స్థల విషయంలో గల సమస్య ను ప్రస్తావించా రు. ఈ విషయాలో అందరం చర్చించుకోని తగు విధంగా స్పందిద్దామని నూతన అధ్యక్షులుగా నియమితులైన జి.ఐజియా చెప్పారు. నూతన కార్యవర్గం ప్రభువుకొరకు మరిన్ని బలమైన కార్యాలు చేయాలని ఆశిద్దాం! ప్రార్థిద్దాం!!



కార్యక్రమంలో పాల్గొన్న సంఘవిశ్వాసులు

# తెలుసుకుందాం!

## సైన్స్

- ❖ యుక్త వయస్సులో మనిషిలో 206 ఎముకలుంటాయి.
- ❖ 25 కి॥మీ॥ పరిధి గల ఆకాశ్ క్షిపణిని వైమానిక దళంలో చేర్చడానికి ఇటీవలే పరీక్షించారు.
- ❖ నత్రజని అధిక మోతాదులోనున్న ఎరువు యూరియా. 47% ఉంటుంది.
- ❖ ఐఐటి బాంబే విద్యార్థులు 2008 చివరికల్లా ఇస్రోసాయంతో ప్రయోగించగల ఉపగ్రహాన్ని తయారుచేస్తున్నారు.
- ❖ ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనిటింగ్ ఇంజినీరింగ్ & బయో టెక్నాలజీ న్యూఢిల్లీ లో ఉంది.
- ❖ భూమికి అతి చేరువగా ఉన్న గ్రహం శుక్రుడు

## రాజ్యాంగం

- ❖ ప్రపంచంలో 'రాజ్యాంగం' అనే భావనను మొదటిసారిగా ప్రతిపాదించింది ' అరిస్టాటిల్'
- ❖ మన జాతీయ గీతం జనగణమన దాసింది రవీంద్రనాద్ ఠాగూర్.
- ❖ భారత పౌరసత్వం పొందడానికి సంబంధించిన నిబంధనలు పార్లమెంట్ రూపొందిస్తుంది.
- ❖ మహాత్మాగాంధీ సిద్ధాంతం ప్రకారం ఆదర్శపౌరులందరూ అహింసాయుతంగా ఉంటారు.
- ❖ రాజకీయాలు అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించింది అరిస్టాటిల్.
- ❖ రాజ్యసభ అధ్యక్షునిగా ఉపరాష్ట్రపతి వ్యవహరిస్తారు.

## చరిత్ర

- ❖ యురేనస్‌ను 1781లో విలియం హార్‌సెల్ కనుగొన్నారు.
- ❖ ఈజిప్టు పిరమిడ్లు మొత్తం 70.
- ❖ "ఫ్రాంక్" ఫ్రాన్స్ దేశపు కరెన్సీపేరు.
- ❖ షాజహాన్ ఆస్థానకవి 'అబ్దుల్ తాలీబ్'
- ❖ బీర్బల్ అసలు పేరు ' మహేశ్ దాస్'
- ❖ నెమలి సింహాసనమును 1739లో పర్షియాకు తరలించినది 'నాదిల్ షా'
- ❖ రెండున్నర సంవత్సరముల వయస్సు గల కుమారుని పంజాబునకు గవర్నరుగా నియమించిన మొగలు చక్రవర్తి ' అహమద్ షా'

## జి.కె.

- ❖ ఆఫ్ఘనిస్తాన్ జాతిపితగా పిలబడిన ఆఖరి రాజు మహమ్మద్ జహీర్‌షా ఇటీవలె మరణించారు.
- ❖ క్రిస్టీ ఫెర్నాండెజ్ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌కు నూతన కార్యదర్శి.
- ❖ 'స్నోహో' అనేది అసోంలోని చిరపుంజి క్రొత్తపేరు.
- ❖ 'నిర్భయ్' 2009 నాటికి ఇండియా రూపొందించనున్న నూతన క్షిపణి.
- ❖ అనిల్ అంబాని జీవితభీమా రంగంలో 2000కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించారు.
- ❖ 'శివాజి' బ్రిటన్ టాప్ టెన్ మూవీస్‌లో మొదటిసారిగా స్థానం పొందిన తమిళ చిత్రం.

*సేవకులను మరియు విశ్వాసులను "క్రీస్తులో చంపుతూ" "భౌతిక సంబంధ ఆశలతో" పెంచుతూ "సాతాను తంత్రాలకు" పడిపోతున్న మినిస్ట్రీల కధాకమామీషు త్వరలో....*

***చర్చిల పేరున బిల్డింగులు ఆస్తులు కావా?***

*చదవండి! చదివించండి!! తెలుసుకొని ఆశ్చర్యచకితులుకండి!!!*

**సువార్తంటేనే ఎరుగని మినిస్ట్రీలు. సేవకుల సదస్సులంటే బహుప్రియం. బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణ. దేవుని సేవ పేరున జరుగుతున్న మోసాలకు 'పేరడీ' వివరణలతో చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు. మీ కాపీలకై నేడే త్వరపడండి. చందాదారులై ప్రోత్సహించండి. తగురశీదు తప్పని సరిగా పొందండి. సంప్రదించండి : 9346960601**

**బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణలు.**

**"పరలోకపు పేరడీ కధలు" శీర్షికలో.**

**విమర్శకుల మనోనేత్రాలు వెలిగించేందుకు మరియు భక్తులైన విశ్వాసుల్ని దేవునిలో బలపరచే "దేవుని జ్ఞానపు లోతులు" సుళువుగా ఎరుగునట్లు, "ప్రభువు వాక్యము" (చర్చిలపేరున బిల్డింగులు కాదు) శీఘ్రముగా వ్యాపించు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి.**

## డియర్ ఎడిటర్...

✶ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము

*బి. ప్రభాకరరాజు, గాజువాక, విశాఖపట్నం*

ప్రభువునందు ప్రియులు, దైవ సేవకులు, బ్రదర్ కనకరాజు గార్కి, మీరునన్ను ఎరుగకుండినను మీకు వ్రాయుచున్నాను. 'క్రైస్తవ సేవాభవన్' పేరున ఒక నిర్మాణం నేను చేస్తున్నాను. మీరొకసారి వచ్చి దర్శించాలని వేడుకుంటున్నాను. నా సాక్ష్యం మీకు చెప్తాను. దేవుని దర్శనం ప్రకారం "బైబిల్ బుక్‌హౌస్" మొదలుపెట్టితిని. అన్ని వివరాలు మీరు కలసిన తర్వాత చర్చిద్దాము. అనేకరకాల ఇబ్బందులలో ఉన్నాను. మా కొరకు ప్రార్థించండి.

**జవాబు : ప్రభాకరరాజుకు, ఇది మీరు వ్రాసిన రెండో ఉత్తరం. మొదటి ఉత్తరంలో కరపత్రాలు మాత్రమే ఉన్నాయి. ఆ విషయం ఇదే శీర్షికలో మునుపటి సంచికలో వ్రాసాను. ఈ ఉత్తరంలో మీరు విషయాలు వ్రాసారు సంతోషం. ప్రభువు చిత్తమైతే మీ ఆసక్తి నెరవేరాలని అభిలషిస్తున్నాను. వీలునుబట్టి మిమ్మల్ని కలుస్తాను. అప్పుడన్ని విషయాలు మాట్లాడుకోవచ్చును. ప్రభువు చిత్తప్రకారం మన ఆలోచనలైనా, పనులైనా ఉండాలని నా నమ్మిక. అపుడు ప్రభువే మన సహాయకుడు. ఈ విషయం మనమనేకసార్లు బోధల్లో వింటుంటాం, చెబుతుంటాం. కాబట్టి ప్రభువు కార్యాలు ఏవి? అని బైబిలు ద్వారా ఎరుగుతూ పరీక్షించుకొంటూ మనం చెయ్యాలి. అపుడు పభువే తన మహిమార్థం ఆయా కార్యాలను సఫలం చేయును. ఇది లేఖన సత్యం. మన కలసి దైవోద్దేశాలను చర్చించుకొంటూ ప్రార్థించుటకు తగు సమయం దేవుడు దయచేయాలని ప్రార్థిస్తున్నాం. మీరును క్రైస్తవనాడు కొరకు మీమీ ప్రార్థనలలో గుర్తుంచుకొని ప్రార్థించాలని తెలియజేస్తున్నాం.**

✶ మనుష్యులను నమ్ముకొనుటకంటే, రాజులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు.

## సి.బి.సి.యన్.సి ఆంధ్రాబాప్టిస్టు ఆలయము

(1907-2006)



సంఘకాపరి




### వందసంవత్సరాల చరిత్రగల చర్చి

యలమంచిలో ఆనాటి మిషనరీల సేవకు అద్దం పడుతోంది. నేటి అధ్యక్షులైన **బ్రదర్ టి.డి.ఎస్ కుమార్** ఆధ్వర్యంలో మరింత సేవలతో యలమంచిలికే మకుటాయమానంగా ప్రభువుసేవలో వర్ధిల్లుతోంది. ప్రస్తుత సంఘకాపరి రెవ.జి. ఇశ్రాయేలురాజు, సెక్రటరీ వి. రత్నరాజు, ట్రెజరర్ పి. రమణ సంఘాన్ని నడిపిస్తున్నారు. మిషనరీలు నిర్మించిన ఆలయ స్థానంలో నూతన ఆలయం 2001 లో నిర్మించ బడింది.



బ్రదర్ టి.డి.ఎస్. కుమార్

తుని & పాయకరావు పేట

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

*క్రైస్తవనాడు ప్రతినిధి, తుని, ఫిబ్రవరి 21 :* ఎమ్. డానియెల్ అధ్యక్షతన తుని, పాయకరావు పేట టౌన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగు జరిగింది. పాస్టర్లనేకులు కూడి తమ ఐక్యతను చాటారు. పరిసరప్రాంతాలందున్న కొందరు పాస్టర్లు తమ అసోసియేషన్‌లో చేరుటకు ఉత్సాహపడుతున్నారని అధ్యక్షులు ఎమ్.డానియెల్ ప్రకటించారు. వారిని కలుపుకోవాలో లేదో తెల్సుకొనుటకు అందరి అభిప్రాయాలను అడుగుటను బట్టి ఆయన అధ్యక్షపదవికి వన్నెతెచ్చారనిపిస్తుంది. ప్రతినెలా తామిలా కూడుకొని తమ మధ్యనున్న ఐక్యతను చాటుతూ సేవకు సంబంధించిన కొత్త నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కూడికలో... మే 5,6,7,తేదీలలో అసోసియేషన్ తరపున సువార్త సభలు జరపాలని నిర్ణయించారని తెలిపారు.ఈ సభలలో ఆర్.ఆర్.కె. మూర్తి మరియు టి.వి.ప్రసంగీకులు డా.దేవ సహాయం వచ్చి సువార్త అందిస్తారని తెలియజేసారు. స్థానికులైన ప్రముఖ నేత్ర వైద్యులు కుమార్ సంఘాలలోని పేదలకు ఉచితంగా నేత్రాలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందిస్తారని తెలిపారు. ఇట్టి విధములైన సేవలతో తీర్మానాలు చేస్తున్న ఫెలోషిప్‌లు ప్రభువునందు ఆశీర్వదింపబడుతాయనుటలో ఎటువంటి సందేహముండదు. ఆనాటి ఫెలోషిప్‌లో పాల్గొన్న వారందరు ఎంతో సంతోషంగా తమ మధ్యనున్న ఐక్యతను చాటారు. రాబోవు రోజుల్లో ప్రతి ఫెలోషిప్ కూడా ప్రభువుకు మహిమగా లోకానికి వెలుగుగా ఉండాలని క్రైస్తవనాడు ఆశిస్తోంది. దేవుడు దీవించు గాక!

*ఈ ఫెలోషిప్‌కు అధ్యక్షులు : ఎం.డానియేలు, సెక్రటరీ: కె.ఫిలిప్, కోశాధికారి: వి.చంటిబాబు, జాయింట్ సెక్రటరీ : ఎస్.ఎన్.మూర్తి.*

---

'తుని'లోనున్న మరో పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మరియు బ్రెడ్ సంస్థ వ్యవస్థాపకులు ఎస్. సోలోమోన్ రాజు 'క్రైస్తవనాడు' ను గూర్చి మంచి సాక్ష్యమిస్తూ తమ యొక్క పరిచర్యావివరాలు ఇస్తామని చెప్పారు. రాబోయే క్రైస్తవనాడులో వారి ఫెలోషిప్ వివరాలు కూడా మీ క్రైస్తవనాడులో వస్తాయని తెలియజేయుటకు సంతషిస్తున్నాం

–ఎడిటర్

## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ బస్టాప్ ఎదురుగా శ్రీ కృష్ణ స్టీల్స్ వెనుక పాత గాజువాక-26 (ఎన్.హెచ్.-5 ఆనుకొని)

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టిక్కర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్: 0891-6993019
సెల్: 9391420169,9396235152

## FREE BIBLE BOOKS

WRITE / SMS TODAY

S. VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065

## పాపాత్మురాలైన యొక స్త్రీ

### పాపక్షమాపణ - సమాధానము పొంది తిరిగి తన ఇంటికి వెళ్లింది అది ఏలాగుసాధ్యమయింది?

*(లూకా 7:36-50)*

*(గతసంచిక తరువాయి..)*

ఎంత గొప్పవరం ఈ స్త్రీ పొందినదో నీవు గ్రహించాలని నా మనవి.నీ పాపములు క్షమింపబడిన నిశ్చయత నీకు దొరికినదా? పరిశుద్ధాత్మ కార్యము నీలో జరిగిందా? లేని ఎడల నీవు కూడా ఈ స్త్రీవలె నీ కొరకు సిలువలో వ్రేలాడి చనిపోయిన ప్రభువును ప్రేమించు. మన అందరి పాపశిక్ష భరించిన ప్రభువును చూడు, ప్రేమించు, నీ హృదయమును అర్పించు.

ప్రభువు ఆ స్త్రీను చూచి - నీ పాపములు క్షమింపబడియున్నవి, నీ విశ్వాసము నిన్ను రక్షించెను, సమాధానము గల దానవై వెళ్ళుమని చెప్పెను.

యేసుప్రభువులోనే మనము పాపక్షమాపణ, శాంతి సమాధానములు పొందగలము. ప్రభువును యింటికి పిలిచిన సీమోను ప్రభువుద్వారా పాపక్షమాపణ గాని, సమాధానము గాని స్వస్థత గాని పొందలేదు ఎంత విచారము?

సీమోను, ఈ ఆత్మ సంబందమయిన ఏ ఆశీర్వాదాము ఎందుకు పొందలేదు? ఆ కారణములు ఏవో కొన్ని తెలుసు కొందము. సీమోను పరిసయ్యుడు- పరిసయ్యులను వేషధారు లని, అంధులైన మార్గదర్శ కులని, సర్ప సంతానమని నరక శిక్షను వారేలాగు తప్పించు కొందురని గద్దించారు. మత్తయి 23:15 నుండి 23. వేషధారులు గర్విష్టులు దేవుని కృపలను పొందలేరు.

నీవు పుట్టుకతో క్రైస్తవుడవు కావచ్చు, మతాచారము దండిగ జరిగించుచుండవచ్చు, పండుగలను చేయవచ్చు దేవుని ఆలయమునకు ప్రతి ఆది వారము వెళ్ళుచుండవచ్చు చందాలు ప్రకటించవచ్చు మంచిదే పరిసయ్యులు కూడా ఈలాటివే ఎంతో నిష్టతో చేసేవారు. అయితే వారి హృదయాలు దేవుని నీతిని కోరుకోలేదు, యేసు ప్రభువును విశ్వసించలేదు. పాప జీవితమును గూర్చి పశ్చాత్తాపము మారు మనస్సు పొందలేదు. తమ స్వనీతిని ఆధారము చేసుకొన్నారు. అందు వల్ల ప్రభువు ఉచితముగా యిచ్చే రక్షణ, విమోచనము పొందలేదు. నీవు కూడా ప్రభువులో పాపక్షమాపణ రక్షణ ఎందుకు పొందలేక పోవుచున్నావొ పరీక్షించుకొని సరిచేసుకొనవలసిందిగా మనవి చేయుచున్నాను.పాప భీతి, విశ్వాసము లేని యెడల, పాపక్షమాపణ పొందలేవు నరక శిక్షనుండి తప్పించుకొనలేవు.

ప్రభువు సీమోను యింటికి వచ్చినప్పుడు, పాదములకు నీళ్ళివ్వలేదు ఆ స్త్రీ కన్నీటితో ప్రభువు పాదములు తడిపినది. నీవు నీ పాపముల విషయమై కన్నీటితో ఒప్పుకొన్నావా? కన్నీటి ప్రార్థన అను భవము నీకున్నదా? కన్నీటి ప్రార్థనల ద్వారా నీవు జవాబులు పొంద గలవు పాపక్షమాపణ పొందగలవు.

సీమోను- ప్రభువును ముద్దు పెట్టుకొనలేదు -అయితే ఆ స్త్రీ యేసు ప్రభువు పాదములను ముద్దుపెట్టుకొనుట మానలేదు. పవిత్రముద్దు ప్రేమకు గుర్తు. ప్రభువును హృదయపూర్తిగా ప్రేమించుట, విధేయతచూపుటకు నీవు ఆసక్తి గలిగి ఉన్నావా? ప్రభువును హృదయ పూర్తిగా ప్రేమించాలనే ఆజ్ఞ నీకు తెలుసా! మత్తయి 22:37.

సీమోను- ప్రభువు తలను నూనెతో అంటలేదు తల అంటుట అంటే ప్రభువును ఘనపర్చుట ఆరాదించుట ప్రభువు మన కొరకు చేసిన సిలువ యాగము నిమిత్తము ఎల్లప్పుడు స్తుతించుట కృతజ్ఞత హృదయము కలిగి యుండుట. ప్రభువు నీ పాప శిక్ష భరించాడని, నీ కోసం సిలువ మరణం పొందాడని తిరిగి మూడవ దినమున లేచాడని సజీవుడయిన నిజమైన దేవుడని, ఆయన



గండి సామ్యూల్ జాన్

మరల తిరిగి ఆయనను నమ్మిన వారి కొరకు వస్తాడని ఎరిగి, ఆయనను పూజించి, ఆరాధించే అనుభవము నీకు కావాలని గుర్తించు.

చివరిగా పరిసయ్యుడు యేసు ప్రభువు ద్వారా ఏ ఆత్మీయ, శరీక ఆశీర్వాదములు పొందలేదు అయితే పాపాత్మురాలయిన స్త్రీ ఆయనను వెదకి విశ్వసించి, పాదాలను ఆశ్రయించి, కన్నీటితో పాపములను ఒప్పుకొని, ప్రభువును విస్తారంగా ప్రేమించింది. అందువల్ల పాపక్షమాపణ, సమాధానములనే ఆత్మీయ వరాలు పొందింది. నీకు ఈ వరాలు అవసరము. నరక శిక్ష వద్దు మారుమనస్సు రక్షణపొందు.

*ప్రభువు నీకు సహాయం చేయు గాక.*

## నూతన సంవత్సరంలో నమ్మకత్వంలో నూతనత్వం

**పాస్టర్ మాదం భాస్కర్**

*(గతసంచిక తరువాయి..)*

*3.వ్యక్తిగతమైన జీవితములో నమ్మకత్వం :*

సంఖ్యాకాండము 12:7లో చూస్తే "మోషే నా ఇల్లంతటిలో నమ్మకమైనవాడు" అని దేవుడు సెలవిస్తున్నాడు. దేవుని ఇల్లు అనే తన సృష్టిలో మోషే నమ్మకమైన వాడుగా, భక్తిపరుడుగా వున్నాడు. దీనిని బట్టి చూచినప్పుడు మన జీవితములో అవునంటే అవును - కాదంటే కాదు అనే విధముగా అనగా యదార్థముగా ప్రవర్తించువారమై వుండాలని అర్థమవుచున్నది. యదార్థముగా ప్రవర్తించు వారికి ఆయన ఏ మేలులును చేయక మానడు. ఈ వాగ్దానము అక్షరాల యోసేపు జీవితములో నెరవేరినట్లు మనము చూడగలము.

యోసేపు సొంత అన్నలతో ద్వేషించి, బానిసగా అమ్మబడినా తను ఏమాత్రము దేవుని పట్ల యదార్థతను, భక్తిని విడనాడలేదు. దేవుని పట్ల ఐగుప్తు రాజు పట్ల నమ్మకత్వము కలిగి జీవించాడు. అందుకే బానిసగా బ్రతకాల్సిన యోసేపును రాజులా బ్రతుకునట్లు చేశాడు దేవుడు.

అబద్ధముగా మాట్లాడినా, అబద్ధముగా ప్రవర్తించినా మనము అపవాది సంబంధులమవుతాము. ఎందుకంటే అపవాది అబద్ధములకు జనకుడై వున్నాడు. (యోహాను 8:44) కనుక మనము జాగ్రత్త గలవారమై, సత్యాన్ని పలుకుతూ సత్యప్రవర్తన కలిగినవారమై యదార్థమైన భక్తి జీవితము కలిగి జీవించినట్లయితే యోసేపు వలె నమ్మకత్వాన్ని కాపాడు కొనినవారమై, మన యజమానుడైన దేవునిని సంతోషపెట్టగలము. అప్పుడు దేవుడు భళా, నమ్మకమైన మంచి దాసుడా, దాసురాలా అని మనలను మెచ్చుకొనును. (మత్తయి 25:21)

*4.పనియందును,సువార్త యందును నమ్మకత్వం :*

దేవుడు లోకములో ప్రతి ఒక్కరికి పని చేయుటకు తెలివినిచ్చాడు. జీవనోపాధి కల్పించాడు. ఎట్లనగా కొందరికి ఉద్యోగాలిచ్చాడు. కొందరికి చేతి వృత్తులనిచ్చాడు. మరి కొందరికి రాజకీయ పరిజ్ఞానాన్ని ఇచ్చి పాలకులనుగా చేశాడు. పని ఏదయినా, వృత్తి ఏదయినా అందులో రాణించాలంటే నమ్మకత్వమే ప్రధానము. కష్టపడే స్వభావము కలిగి అంకిత భావముతో పని చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది. అయితే అనేకులు నేటి సమాజములో అలా చేయడము లేదు. పని పట్ల నిర్లక్ష్యము చూపడము, బాధ్యత మరచి ప్రవర్తించడము, పనికి తగిన న్యాయము చేయకపోవడము, అధికారుల నిర్లక్ష్యము, లంచగొండి తనము, అన్యాయము అక్రమముగా ప్రవర్తించడము, చూస్తూఉన్నాము. ఇలా చేయడము ద్వారా ప్రభుత్వాన్ని, ప్రజలను దేవున్ని మోసగించేవారవుతారు.

అందుకే వారి జీవితము భయంకరమని, దేవుని చేతిలో పడుట బహుభయంకరమని బైబిలు సెలవిస్తున్నది. వారి వారి మాటలను బట్టి, పనిని బట్టి, ప్రతి కార్యాన్ని బట్టి అక్రమంగా సంపాదించిన ప్రతి రూపాయినిబట్టి కూడా ఒకనాడు దేవునికి లెక్క అప్పగించవలసి వుంటుందని దేవుడు తన వాక్యము ద్వారా హెచ్చ రిస్తున్నారు. ఉదా: లూకా 19:13,24, మత్తయి 25:21, 1వ కొరింథి 6:19 రోమా14:12లను మనము ధ్యానించవచ్చును.

ఇక పోతే సువార్త అనేది ప్రభువును నమ్మిన ప్రతి విశ్వాసి బాధ్యత. దైవ సేవకులకు మరి ఎక్కువ బాధ్యత వుంది. అయితే ఎవరైననా సరే సువార్తను యోగ్యమైన రీతిలో తమ జీవితాలకు అన్వయించుకొంటూ ఇతరులకు ప్రకటించువారై వుండాలి. అవసరమైతే ఆర్థికంగా తమకు ఉన్న సొమ్మంతా ఖర్చు పెట్టుటకు సిద్ధమనుస్కులై ఉండాలి. ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉండాలి. మనకు మనమే ప్రభువు పని కొరకు వ్యయమైపోవునట్లు వుండాలి. అంతంటి నమ్మకత్వము కలిగి సువార్త ప్రకటిస్తే తప్పక ఫలితము అను భవిస్తాము. ఎంతో నైపుణ్యాత కలిగిన (వృత్తి కలిగిన) పౌలు తనకు తాను వ్యయపరచుకొని బాడుగ ఇంటిలో ఉంటూ సువార్త పని చేశారు. అలాంటి స్థితిలోనున్నను ఉచితముగా సువార్త ప్రకటించుటయే నా జీతము అని అంటాడు.

సువార్త విషయములో ఏ మాత్రము ఈ లోక రాజకీయము చొప్పించినా మనము, మన సేవ, మన మినిస్ట్రీ వ్యర్థమైపోయి పతనమౌతాయి. అలాంటి స్థితినుడి తప్పించబడాలంటే ఈ సంవత్సరము నుండియైనా మూతనంగా, ప్రభువుకు నమ్మకంగా మన పనిని మరియు సువార్త పనిని జరిగించుదము గాక!

(ఇంకావుంది)

# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-27

\- ఎడిటర్

**✶ నీ (దేవుని) కొరకు కనిపెట్టువారిలో ఎవడును సిగ్గునొందడు. హేతువు లేకుండనే ద్రోహము చేయువారు సిగ్గునొందుదురు**

# విదేశీయులతో బహిరంగ సభలెక్కడ?

## 2.....క్రీ.శ. 2007 ఒక సమీక్ష

(గత సంచిక తరువాయి...)

క్రైస్తవులమైన మనం ప్రతిదినం ఈ విషయాల్ని ధ్యానిస్తూనే ఉన్నాం. బైబిలు మాసివేయగానే లోకంలో పడిపోతున్న వారెందరో. అలాంటివారిది క్రైస్తవ జీవితమందామా? అనలేమంటూ లేఖనాలను ఎత్తిచూపుతున్నారు విజ్ఞులు.

✶ **ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారైన యెడల 'మనుష్యులందరి కంటే' దౌర్భాగ్యులమై యుందుము.**

ప్రియులారా పై లేఖనాన్ని మనమెన్నోసార్లు చదివి వుంటాం. మరెన్నోసార్లు అనేకులకు బోధిస్తుంటాం. జాగ్రత్త సుమా! ఈ బోధను బట్టియే ప్రభువైన యేసుక్రీస్తు మనయెడల తీర్పు ప్రకటిస్తారని గుర్తెరగాలి. ఇతరులకు చెప్పిన నీవు, నీకై నీవు బోధించుకోవా అని ప్రభువైన యేసుక్రీస్తు అడిగే ప్రశ్నకు మన దగ్గర జవాబుండాలి సుమా! లేని యెడల ఏమవుతుందో తెలియనంతపాటివారము కాదు. క్రీస్తుని నమ్మిన తర్వాత కోటీశ్వరులైనవారు, సభలను నిర్వహిస్తూ కోట్లు సంపాదించుకున్న వారెందరో విదేశీయులు రాని కారణాన సభలు నిర్వహించకపోవుట క్రీ.శ. 2007లో స్పష్టంగా కనబడిందని వినికిడి. దేవుడు సంవత్సరమంతా ఎదురుచూసాడనిపిస్తుంది. వీరు సభలు పెడ్తారని చూసి, వీరు పెట్టకోపోవుటచే దేవుడే తన కార్యాలను తన పిల్లలకోసం క్రీ.శ. 2008లో జరిపించుకుంటున్నారు. విదేశీయులే మనదగ్గరకొచ్చి సభలు ఘనంగా జరపగలరు అనే నమ్మకాన్ని ఈ సంవత్సరం స్వదేశీయులచే జరిపి దేవుడు తుడిపివేసాడు. స్వదేశీయులచే సభలు ఘనంగా నిర్వహించునట్లు చేస్తున్న దేవుని శక్తిని ఏమని వర్ణించడలం. అందుకు నిదర్శనమే బ్రదర్ ఎం.అనిల్‌కుమార్ 'యేసుక్రీస్తు ఆశీర్వాద పండుగలు'. విశాఖ వాసులు మునుపెన్నడు ఇంత భారీతనం చూడలేదని చెప్పుకుంటున్నారు. బ్రదర్ పాల్ దినకరన్ విశాఖ 'ప్రార్థన ఉత్సవములు'. ఆశ కలిగిన ప్రాణాలకు తృప్తినిస్తానని దేవుడే మన యెడల వాగ్దానం చేసారు. మనము దేవునియందు ఆసక్తి కలిగి లేఖనాలను ఎరుగుటకు ప్రయత్నిస్తే జరగలేనిది ఏముంటుంది. ఎవరికోసమో ఎదరుచూడడమెందుకు. దేవునివైపుచూస్తే ఆయనే మనలో ఒకర్నిలేపును. తన కార్యాలయందు ఆసక్తి కలిగి నెరవేర్చుకొనేవాడే దేవుడు. యదార్థ హృదయంతో రూపాయి దేవునికొరకు ఖర్చుచేస్తే దాన్నే ముప్పది, అరువది, నూరంతలు చేస్తానన్న దేవుని వాగ్దానం ఎంతైనా నమ్మదగింది. అందుకు నిదర్శనమే పైన పేర్కొన్న సభలు. ఎందరో క్రైస్తవనాయకులన్నవారు సేవలోకివచ్చి తలపండిపోయిందని గొప్పలు చెప్పుకొనువారిగానే మిగిలిపోతున్నారని తెలుస్తోంది. అందునుబట్టి దేవుడే తన కార్యాలు జరిపించుకొనుటకు యదార్థహృదయంతో సేవాభారం కలిగిన పిన్నవయస్కులెందరినో లేపుతున్నారు. ఇది అందరూ గమనించవలసిన ప్రాముఖ్యమైన సంగతి. క్రైస్తవులందరు "ఆత్మల"భారం కలిగి సేవచేస్తే పోయిందేమి ఉంటుంది. ఉన్నదంతా ఒకప్పుడు లేనిదేకదా. ఆయన మనయెడల ఉచితకృపతో ఇచ్చినదేకదా! ఆలోచించండి. రండి కలసికట్టుగా మనప్రభువైన యేసుక్రీస్తు "ఆజ్ఞ"ను నెరవేరుద్దాం. లోకాన్ని మన క్రియలతో ఆలోచింపచేద్దాం. మనం చేయు క్రియలు ఆయన మనయందు చూపుతున్న ఉచితకృపవలననే సాధ్యమయ్యాయని చాటుదాం.

✶ **వ్రాయబడిన ప్రకారము అందరికి సమానముగా ఉండు నిమిత్తము, ప్రస్తుతమందు "మీ సమృద్ధి" "వారి అక్కరకును" మరియొకప్పుడు "వారి సమృద్ధి" "మీ అక్కరకును" "సహాయమైయుండవలెనని" ఈలాగు చెప్పుచున్నాము.**

విదేశీయుల మీటింగులను ఆపితే స్వదేశీయులైన మనవారిని లేపి తన కార్యాలు జరిపించుకుంటున్న మన తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతా స్తుతులు. దేవునికి స్తోత్రము.

**✶ ఈ జీవితకాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము ✶ నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?**

# కరెంట్ అఫైర్స్

◆ యురోపియన్ యూనియన్‌లో ఇప్పటివరకు ఉన్న 13 దేశాలకు తోడు మరో రెండు దేశాలు కొత్తగా చేరాయి. దీనితో యురోపియన్ యూనియన్ సభ్య దేశాల సంఖ్య 15కు చేరింది.కొత్తగా చేరిన దేశాలు సైప్రస్, మాల్టా.

◆ ప్రపంచవ్యాప్తంగా 77.4 కోట్ల మంది నిరక్షరాస్యులుగానే ఉన్నారు. ప్రతి ఐదుగురు వయోజనుల్లో ఒకరు ఇప్పటికీ నిరక్షరాస్యులుగానే ఉన్నారు వీరిలో మూడింట రెండువంతుల మంది మహిళలే.మరియు 7.21 కోట్ల మంది పిల్లలు పాఠశాల చదువులకు దూరంగా ఉన్నారు.

◆ అమెరికా చెస్ మాంత్రికుడు బాబీ ఫిషర్ 2008 జనవరి 18న మరణించారు.1943లో అమెరికాలోని చికాగోలో జన్మించిన ఫిషర్ ప్రస్తుతం స్వదేశం వదలి రిక్ జావిక్ ( ఐలాండ్)లో ఉంటున్నారు.1972లో రష్యా గ్రాండ్ మాస్టర్ బోరిస్ స్పాస్కీని ఓడించి ప్రపంచ ఛాంపియన్ అయ్యాడు.

◆ ఫ్రాన్స్ దేశానికి చెందిన అత్యున్నత సాంస్కృతిక పురస్కారం 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్' బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు లభించింది.షారుక్ ఖాన్ విలక్షణ సినీ జీవితాన్ని భారత్-ఫ్రాన్స్ సినీ సంబంధాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను సరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. గతంలో ఈ అవార్డు అందుకొన్న ప్రముఖులు షర్మిలా ఠాగోర్, అరుంధతీరాయ్.

◆ ప్రపంచంలో సైబీరియా తరువాత రెండో అతి శీతల ప్రదేశమైన ద్రాస్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 27 డిగ్రీలకు పడిపోవడంతో జనజీవనం స్తంభించింది.

◆ భారత్‌లో గంటకు 18 మంది మహిళలు బాధితులవుతున్నారని, గంటకు రెండు అత్యాచారాలు, రెండు అపహరణలు(కిడ్నాపులు), నాగులు వేధింపులు, భర్తలు, బంధువుల చేతిలో ఏడు గృహ హింస కేసులు నమోదవుతున్నాయని 2006 సంవత్సరానికి జాతీయ నేర గణాంకాల సంస్థ 2008 జనవరి 13న విడుదల చేసిన నివేదిక తెలిపింది.

◆ మానవజాతి ఆవిర్భావం ఆఫ్రికాలోనే ప్రారంభమైందని అమెరికాకు చెందిన మిచ్‌గాన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అంటున్నారు. ఆఫ్రికాలో పుట్టిన మనిషి ఆ తర్వాత పశ్చిమాసియాకు, అక్కడినుంచి పసిఫిక్ ద్వీపకల్పానికి, తుదకు అమెరికాకు పయనం కొనసాగించని వారి పరిశోధనలో వెల్లడైంది.

# ఒక కప్పు 'టీ' 1000 రూపాయలు!



***డార్జిలింగ్ :*** వినడానికి ఆశ్చర్యంగా వున్నా ఇది నిజంగా నిజం. డార్జిలింగ్‌లో మెకబెరీ టీ ఎస్టేట్ ఫాంలో స్వరాజ్‌కుమార్ అనే అతను పండించే ఒకానొక అరుదైన జాతికి చెందిన తేయాకు పది సంవత్సరాలకొకసారి మాత్రమే కోతకు వస్తుంది. ఈ తేయాకును సూర్యోదయానికి ముందుకానీ, సూర్యాస్తమయం తరువాత కానీ కోసి వెన్నెలలో ఆరబెడతారు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో తేయాకు వెండిరంగును సంతరించుకుంటుంది. తేయాకును కోసిన 9 రోజులలో ఈ ప్రక్రియ పూర్తవ్వాలి. లేదంటే తేయాకు నాణ్యత కోల్పోతుంది. సిల్వర్ నీడిల్ ఇంపీరియల్ పేరుతో పిలిచే ఈ 'టీ'కి అంతర్జాతీయ గుర్తింపు వుంది.

ఈ టీ తాగడం వల్ల రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం, ఆస్మా మొదలైన అనేక వ్యాధులకు ఉపశమనం కలుగుతుందని దీనిని హైద్రాబాద్ వాసులకు పరిచయం చేస్తున్న టీ కంపెనీ మేనేజర్ సమీర్ చెప్పారు. హైద్రాబాదీయులకు ఫిన్‌జాన్ రాయల్ టీ కంపెనీ ఈ 'టీ'ని పరిచయం చేస్తున్నారు. ఒక కప్పు నీటిని బాగా మరిగించి, రెండు గ్రాముల తేయాకు కలిపి మూడు నిమిషాలు అలాగే ఉంచితే ఎంతో రుచికరమయిన టీ సిద్ధం అవుతుంది. దీని ధర కిలో 1కి సుమారు 4లక్షల రూపాయలు కావడంతో ఒక కప్పు టీ ధర దాదాపు 1000 రూపాయలు అవుతుంది. ఇంకెందుకు ఆలస్యం హైద్రాబాదీ మార్కెట్లోకి ఈ 'టీ' ప్రవేశించేసింది. తెచ్చుకుని రుచిచూడండి.

# కె.ఎ.పాల్ హృదయస్పందన



2008 ఫిబ్రవరి 23న బ్రదర్ కె.ఎ.పాల్ ప్రముఖ టి.వి. చానల్లో శనివారం సాయంత్రం ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇంటర్వ్యూలో తన ఉద్దేశాలను తేటగా వెల్లడిచేసారు. ఆంధ్రాలో అనేక ప్రాంతాలనుండి కొందరు అడిగిన ప్రశ్నలకు తగు సమాధానాలిచ్చారు. ప్రశ్నలడిగిన వారిలో ఎక్కువశాతం ఆయన్ను. ఆయన సేవను అభినందించినవారే. రాబోవు రోజుల్లో ఆయన అనేకుల మనసులను కొల్లగొడతారనుటలో సందేహం లేదని ఇంటర్వ్యూ చూస్తే అనిపించింది. ఆయనలో ఆధ్యాత్మికంగా, రాజకీయం గా ఎంతో మార్పు స్పష్టంగా కన్పించింది. ఒకదశలో తనచే నడిపింపబడుచున్న అనాధ శరణాల యంలో గల పిల్లలు తనేనీరు త్రాగుతున్నానో ఆనీరే వారూ త్రాగుతున్నారని చెప్పారు. ఆమాటల్లో యధార్థత కన్పించింది. తాను స్థాపించిన ప్రజాశాంతిపార్టీకి మెజారిటీ (సుమారు 150 మంది ఎమ్మెల్యేలు) వస్తే నియోజకవర్గానికి 100 కోట్లతో మంచి హాస్పిటల్స్, స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల నిరుద్యోగులున్నారని చెప్తూ వారందరికి తనకు ప్రపంచంలో పరిచయస్థులైన ధనవంతుల కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించుటకు ప్రయత్నిస్తానని చెప్పారు. తన పార్టీలో ఏమతం వారు ఆ మతం వారుగానే ఉండొచ్చని చెప్తూ ప్రభువును రక్షకునిగా అంగీకరిస్తేచాలన్నారు. రాజకీయానుభవమును గూర్చి వేసిన ప్రశ్నకు జవాబిస్తూ తనకు ఎన్నో విధాల అనుభవం ఉందని చెప్పారు. పొలిటికల్‌గా, స్పిరిట్యువల్‌గా, ఎకనమికల్‌గా తానెందరినో గైడ్ చెసానని కె.ఎ.పాల్ చెప్పారు. తన పార్టీలో తానే విధమైన అధికారం కోరనని చెప్పారు. అర్హత ఉన్నవారే తమ పార్టీలో అందల మెక్కుతారని చెప్పారు. తనపార్టీ ప్రజాశాంతికి మెజారిటీ వస్తే లక్షలకోట్లు అవినీతి జరుగకుండా సద్వినియోగం అయ్యేట్లుచూస్తానని చెప్పారు. ఇదేకాక ఇతర దేశాలో బిలియనీర్స్ నుండి తీసుకొచ్చే వేలకోట్లతో అనేక ప్రజా ప్రయోజనకరమైన కార్యాలు చేపడ్తామని ప్రకటించారు.

*(సేకరణ, వివరణ ప్రత్యేక ప్రతినిధి)*

**8మార్చి 2008న 5000 మంది దైవజనులతో విందులో పాల్గొంటున్న కె.ఎ.పాల్**

**స్థలం : గమ్ ఆడిటోరియం, విశాఖపట్నం.**

**ఏప్రియల్ 14న అంబేద్కర్ జయంతికి (సోమవారం) అందరినీ ఆహ్వానించిన కె.ఎ.పాల్.**

**స్థలం ఎక్కడన్నది తరువాత చెప్తానన్నారు. వచ్చినవారు పరిశుద్ధాత్మ శక్తిని చూస్తారని చెప్పారు. మీమీ ఆరాధనలు ఆదివారం ముగించుకొని రావచ్చని చెప్పారు. సోమవారం రాత్రి తిరిగి మీ ప్రాంతాలకు వెళ్ళిపోవచ్చు అని చెప్పారు.**

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న బైబిలు వాక్యాన్ని నెరవేర్చండి! చందాలు పంపండి!**

RNI APTEL/2006/17980



# సర్వసత్య మహాసభలు

**వాక్యోపదేశకులు : అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్**

స్థలం :ఆనంద భారతి గ్రౌండ్స్, కాకినాడ. తేదీలు: 12,13,14 ఫిబ్రవరి 2008

**కన్వీనర్ :**

**బాలయ్య (ఓఫిర్ మినిస్ట్రీస్, ఉభయ గోదావరి జిల్లాలు & విశాఖ ఏజెన్సీ)**

**క్రైస్తవనాడు ప్రతినిధి, కాకినాడ, ఫిబ్రవరి 14:**

అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్ ముఖ్యప్రసంగీకునిగా కాకినాడ ఆనందభారతి గ్రౌండ్స్‌లో సర్వసత్య మహాసభలు అధ్భుతంగా జరిగాయని తెలుస్తోంది. చివరి దినాన మీ క్రైస్తవ నాడు అనుకోనిరీతిన సభాస్థనికి వెళ్లింది. ఆనాటి ప్రసంగంలో అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్ యేసుక్రీస్తును గూర్చి ఆశ్చర్యకరంగా చెప్పారు. క్రీస్తు సువార్త తర్వాత భారతదేశంలో అభివృద్ధి కనబడిందా లేక వెనుకబడిందా అని ప్రశ్నించారు. ఎవరైనా క్రీస్తుసువార్త వల్ల దేశం పాడైపోయిందని భావించారా? అలా భావించుట అమాయకత్వమే అవుతుందన్నారు. అంతకు ముందు ఈ దేశంలో చదువులు అగ్రవర్ణాల వారికే అందుబాటులో ఉండేవన్నారు. మిషనరీ స్కూళ్ళవలన అందరూ సుళువుగా చదువుకునే అవకాశం కలిగిందని గుర్తుచేసారు. అందువలన క్రీస్తు సువార్తకు అడ్డు చెప్పక సహకరించాలని చెప్పారు.మాకు తెల్లవారు, నల్లవారు అన్న భేదాలు లేవు. మాకు సత్యమే కావాలని చెప్పారు. భారతదేశ నినాదం కూడా సత్యమేవ జయతే అనునదే కదాయని గుర్తు చేసారు. యేసు క్రీస్తుమార్గం పాడైన జనాన్ని బాగుచేసే మార్గమని పలికారు. వాక్యవివరణలోకి వెళ్తూ బైబిలు నరకమున్నదని చెప్పింది. మనం ఎవరమైనా ఒక్కసారే మృతి పొందవలెనని చెప్తుంది. రెండో జన్మ లేదంటుంది. చనిపోయిన వారెవరైనా నిత్య నరకానికో లేక నిత్య నివాసానికో వెళ్తారని బైబిలు చెప్తుంది. ఇందుకు నిదర్శనంగా యేసుప్రభువు లూకా సువార్తలో 'లాజరు-ధనవంతుని' గూర్చి చెప్పారు. ఇది కథగాని ఉపమానంగాని కాదని గుర్తెరగాలన్నారు. జరిగిందే ప్రభువు చెప్పారు. అది చదివిన మనం గ్రహించు కొని జీవించాలన్నారు. అందువల్ల పునర్జన్మ సిద్ధాంతం తప్పని తెలుసు కోవాలన్నారు. పునర్జన్మలను గూర్చి వివరిస్తూ మనిషికి మరలా మరలా జన్మలుంటే నరకంలో అనేక రకాల శిక్షలుంటాయని చెప్తారే అవెప్పుడు? అని ప్రశ్నించారు. చేసిన పాపాల్ని బట్టి ఏజంతువుగానో పురుగు గానో మరింకే లాగునో జన్మిస్తే మరి నరక మెందుకు అందు గల రకరకాల శిక్షలెందుకు? అని ప్రశ్నించారు. ఈజన్మలో పాపానికి శిక్ష మరో జన్మలో అనుభవించాలన్న వారు దీనికి సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ జన్మలో పాపానికి మరో జన్మలో శిక్షింపబడుట కరెక్టయితే నరకంలో శిక్షింపబడుట ఎప్పుడు, అని మరో ప్రశ్న సంధించారు. ఇంకొందరైతే చనిపోయిన వారిని గూర్చి ప్రకటిస్తూ స్వర్గస్తులైరని చెప్తూ మీ అందరకు తెలియజేయుటకు చింతిస్తున్నా మంటారు. స్వర్గస్తులైతే చింతించడ మెందుకు అనే అద్దంకి రంజిత్ ఓఫీర్ ప్రశ్న అనేకులను ఆలోచింపజేస్తుందం టున్నారు. విన్నవాళ్ళలో అనేకులు. ఆయన ఇంకాచేప్తూ కొందరు మమ్మల్ని చిత్రంగా ప్రశ్నిస్తుంటారని చెప్పారు. నరకం ఉందని మీరు చూసారా? అనేదే ఆ ప్రశ్న. దీనికి నా జవాబు నరకానికెళ్ళి చూసి రావడం ఉండదు. అక్కడకెళ్తే మరి వెనక్కి రావడం అసాధ్యం గనుకనే మేము ఇక్కడ బోధిస్తున్నామని చెప్పారు. యేసుక్రీస్తును గూర్చి ఆయన ఇంకా వివరిస్తూ లోకానికి ఎందరో సంఘ సంస్కర్తలు, మత స్థాపకులు వచ్చి ఉండవచ్చునేమో గాని రక్షించడానికి వచ్చిన ఒకేఒక్కరు యేసుక్రీస్తు అనిచెప్పారు.

యేసు అను పేరుకు అర్థం రక్షకుడని చెప్పారు. అందువల్ల యేసు అంటే ఇష్టంలేదని ఎవరైనా అంటే రక్షకుడిని ద్వేషిస్తూన్న ట్లేనని అర్థం చేసుకోవాల న్నారు.మనకు రక్షకుడే కావాలి. భక్షకులొద్దని పలికారు. యేసు అమెరికా దేవుడుకాదు ఆది దేవుడని చెప్పారు. మధ్యమధ్యన చక్కని పాటలు పాడి వినిపించారు ఓఫిర్. ఆయన మామ అగ్గిపెట్టెలతో చేసిన విచిత్ర వాయిద్యంతో సంగీత సహకార మందించారు. ఓఫిర్ ఇంకా ప్రసంగిస్తూ యేసుక్రీస్తు మనల్ని నరకం నుండి రక్షంచును అని వ్రాయబడలేదని మన పాపాలనుండి మనల్ని రక్షస్తాడని వ్రాయ బడిందన్నారు. అందువల్లేనేమో కొందరు యేసుని ద్వేషిస్తుంటారని నాకన్పిస్తుంద న్నారు. ఎందుకంటే నరకం నుండి రక్షించబడాలని కోరుకుంటారే గాని పాపాలనుండి రక్షించబడాలనుకోరు. యేసుక్రీస్తు ముందుగా మనల్ని పాపాలనుండి రక్షించి తద్వారా పరలోకాన్నిస్తాడని గ్రహించాల న్నారు. చివరగా కన్వీనరు కాశిబాలయ్య తన సాక్ష్యంతో పాటు సభల ఏర్పాటు కొరకు ఎంత శ్రమించారో తెలియ జేసారు. తదుపరి సభలు దానుబాబు ఆద్వర్యంలో 5,6,7,తేదీలలో మే నెల 2008న తునిలో జరుగుతాయని ప్రకటించు బ్రోచర్‌ను అపో॥ అద్దంకి రంజిత్ ఓఫిర్ విడుదల చేసారు. ఆనాడు సభకు వచ్చిన వారనేకులు ప్రభువైన యేసుక్రీస్తును అందరకును సుళువుగా అర్థమగునట్లు భోధించిన అపో॥అద్దంకి రంజిత్ ఓఫిర్‌ను ఎంతో కొనియాడారు. ఆయున్ను చూసే తరంలోనే మేమున్నందుకు ఎంతో సంతోషి స్తున్నమని తెలియజేసారు.

ప్రసంగిస్తున్న అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్



అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్



సభలో పాల్గొన్న విశ్వాసులు

## క్రైస్తవనాడు విజ్ఞాపన ✶ రండి మన వివాదము తీర్చుకొందము

*ప్రభువునందు ప్రియులకు,*

క్రైస్తవనాడు మీ అభిమాన పత్రికగా మొదలై పాఠకుల మనసుల్లో స్థిరమైన స్థానం సంపాదిచుకొన్నదని మీరంతా అనేక విధాల మాకు తెలుపుటను బట్టి దేవునికి స్తోత్రము. క్రైస్తవనాడులో వ్రాయబడుచున్న ఆర్టికల్స్ అవి నేనైనా, దేవుని జతపనివారలెవరు వ్రాసినా అవన్నియు బైబిలును ఘనపర్చునవే. బైబిలును పాటిస్తూ దేశసార్వభౌమత్వాన్ని గౌరవిస్తూ మీ రచనలు సాగుతున్నాయని ఇది మాకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని మీరంతా కితాబిస్తుంటే మా సంతోషం ప్రభువునందు పరిపూర్ణమవుతుందని ఆనందిస్తుంటాం. దేవునికి కృతజ్ఞతలు చెప్తుంటాం. కొన్ని లేఖనగుఢాంశాల వివరణ దేవుని తరపున మనల్ని నొప్పించవచ్చు. అంతమాత్రాన దేవుని లేఖనాల్ని తప్పుపట్టగలమా? తప్పుపట్టరాదు. కాబట్టి మనయందు లేఖనవిరుద్ధమైన 'సంగతులు' ఏవైనా ఉంటే ప్రభువు కోసం తద్వారా దేశంకోసం అట్టి వాటని విసర్జించాలి. అది మనల్ని మన కుటుంబాల్ని లోకంలో ఘనంగా చూపుతుందనుట అత్యధికులు ఎరిగిందే. అందువల్ల అటువంటి విషయాలను గూర్చి మనలో మనం 'లేఖనాల ప్రకారం' సామరస్యంగా పరిష్కరించుకోవాలని విజ్ఞులు చెప్తుంటారు. క్రైస్తవ జీవితాలలో అలా పరిష్కరించుకొనుట లేఖనానుకూలమే సుమా! తద్విరుద్ధంగా ప్రవర్తించు వారెవరైనా వారిని "లేఖనానుభవంలేని అనునభవశూన్యులని" లేఖన పండితులు చెప్తుంటారు. క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం ! కాదనగలవారెవరు? ఆలోచించండి! బైబిలునందున్న లేఖనాల్ని బోధిస్తూపాటించని వారెవరైనా లేఖనాలను బోధించుటకు అర్హులు కాలేరని ఎందరో అనుభవజ్ఞులైన క్రైస్తవ పండితులు సాక్ష్యమిస్తుంటారు. కాబట్టి ఆంధ్రాఅంతటా ఈమధ్య కాలంలో వినబడుతున్న 'సంగతులను' బట్టి క్రైస్తవనాడు ద్వారా ఈ విషయమై వివరణ ఇస్తే బాగుంటుందని అనేక పాఠక, క్రైస్తవనాయక, సంఘపెద్దల మాటలను బట్టి ఈ వివరణ ఇచ్చాం. గమనించగలరు. దీనిపై మీ స్పందనలు ఆహ్వానిస్తున్నాం. అత్యుత్తమంగా అనుభజ్ఞులచే ఎన్నిక చేయబడిన ప్రతీ స్పందన క్రైస్తవనాడులో మనందరి ఆధ్యాత్మిక, భౌతిక మేలులకొరకు వీలునుబట్టి ప్రచురిస్తాం! పంపుతారుకదూ.....

క్రైస్తవనాడులో వ్రాయబడుతున్న వివరణలు ఎంతో నిష్పక్షపాతంగా ఉంటున్నాయని తద్వారా మనస్సాక్షిచేత గద్దించబడి ప్రభువునందు బలపడుతున్నాన్నామని ఆంధ్రాఅంతటినుండి లెక్కకుమిక్కిలి ఫోన్‌కాల్స్ వస్తుంటే ప్రయాణాల్లో అనేక సార్లు వాటిని వినడమే గాని వాటి వివరాలు వ్రాసుకొనే అవకాశం కూడా లేనందుకు నాకు ఒకింత బాధన్పిస్తుంటుంది. ఏదేమైనా మనలో వ్యాజ్యములు ఎమైనా ఉంటే వాటిని తీర్చుటకు 'సంఘములో' బుద్ధిమంతుడు ఒకడైనను లేడా? అని లేఖనం 1కొరింధి 6:5లో ప్రశ్నిస్తుంది.

✶ **ఒకనిమీద ఒకడు వ్యాజ్యమాడుట మీలో ఇప్పటికే కేవలము లోపము. అంతకంటే అన్యాయము సహించుట మేలుకాదా.**

బైబిలుకు భిన్నంగానున్న బోధలను క్రియలను క్రైస్తవనాడు లేఖనాలను బట్టి ఖండిస్తుంది. అందును బట్టి సత్యాసత్యాలను లేఖనాలప్రకారం బేరీజు వేసుకొంటూ సరిచూసుకోవాలే గాని అనవుసర వాదాలు చేయుట తగదు సుమా! అనవుసర వాదాలు చేయువారిని గూర్చి బైబిలు-**దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు కృతజ్ఞతాస్తులు చెల్లింపనులేదు, గాని** ***తమ వాదములయందు వ్యర్థులైరి*** అంటుంది. క్రైస్తవులైనవారెవరైనా ఈ లేఖనాన్ని తమ బ్రతుకులలో కనబర్చరాదని దేవుని యందు భయభక్తులుగల పెద్దలెందరో చెప్తూనే ఉన్నారు. అందునుబట్టి క్రైస్తవనాడులో లేఖనాలను గూర్చి వివరణలే ఉంటాయి గాని వాదాలు ఉండవని గమనించగలరు.

**వాక్యమే దేవుడు. ఆ వాక్యమే శరీరధారియైన యేసుక్రీస్తు** అని బైబిలు చెప్పుటనుబట్టి మా బ్రతుకులలో వాక్యాన్ని ఘనపరుస్తూ, ప్రకటిస్తూ స్తుతిస్తుంటాం. తద్వారా తండ్రియైన దేవుని మహిమపరుస్తుంటాం. మాకొరకు ప్రార్థించుడి.

✶ **యథార్థముగా ప్రవర్తించువాడు రక్షింపబడును.**

**20-2-08 న ప్రభువునందు నిద్రించిన**

**సహోదరులు**

# డి.జి.యస్. దినకరన్



*మనజీవిత యాత్ర ముగిసిన వెంటనే ఆయనను పరదైసులోచూస్తామన్న నమ్మకంతో ......క్రైస్తవనాడు*

విశాఖలో 27-2-2008 గురజాడ కళా క్షేతంలో కృతజ్ఞతాకూడిక ఘనంగా జరిగింది. విశాఖ ప్రముఖ క్రైస్తవనాయకులు సహో.ఎం.ఎ.పాల్, పి. యేసుపాదం, రోలాండ్ విలియమ్స్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సహో. పాల్ రమణారావు ఆధ్వర్యంలో సభ ఆధ్యంతం క్రమ బద్ధంగా జరిగింది. సభానంతరం సహో. దినకరణ్ పాడిన పాటలు జరుగుచుండగా ఆయన భూస్థాపనకు సంబంధించిన సిడిని స్క్రీన్ల మీద ప్రదర్శించారు. ఆ పాటలు వింటూ ఆ చిత్రాలను చూసిన వారనేకులు 'నిద్రించుట'ను గూర్చి ముందే పాడుకున్న ఆయనెంతటి ధన్యతగల సేవాతత్పరులో కదాయని ఘనపరుస్తూ వెళ్ళారు.




సభకు హాజరైన పెద్దలు



హాజరైన విశ్వాసులు

నాలుగేళ్ళకోమారు వచ్చే ప్రత్యేక దినమైన
ఫిబ్రవరి 29 న జన్మించిన క్రీస్తునందు సహోదరులైన
ఎన్.జయపాల్ (చెన్నై) గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
- క్రైస్తవనాడు



*Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*